తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 06 జనవరి 2025 | పేజీలు-18

# ప్రగతి పథంలో హుస్నాబాద్

- 18 కోట్లతో ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ
- పలు వార్డులలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన
- హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతా
- వ్యవసాయ రైతు సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం
- జనవరి 26 నుండి రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జనవరి 05 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి దాదాపు 26.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు. 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు. 6 ,7,11,12,13,17,19 ,20వ వార్డు లలో ప్రతి వార్డు కి 50 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వర్ణకార - మిగతా2లో

# కన్ఫ్యూజన్‌లో గులాబీ కేడర్

- పార్టీ వ్యవహారాలను కేటీఆర్ లేదా కవితకు అప్పగించారా?
- పార్టీ కేడర్ ఎందుకు కన్ఫ్యూజన్‌లో పడింది?
- సీఎం రేసు కోసం కేటీఆర్-కవిత పోటీ పడుతున్నారా?
- ఇదే చర్చ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను వెంటాడుతోంది
- వయోభారం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ మునుపటి మాదిరి గా రాజకీయాల్లో యాక్టివ్ కాలేకపోతున్నారు.

**హైదరాబాద్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారా? పార్టీ వ్యవహారాలను కేటీఆర్ లేదా కవితకు అప్పగించారా? పార్టీ కేడర్ ఎందుకు కన్ఫ్యూజన్‌లో పడింది? సీఎం రేసు కోసం కేటీఆర్-కవిత పోటీ పడుతున్నారా? ఇదే చర్చ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను వెంటాడుతోంది. అధికారం పోయిన తర్వాత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది బీఆర్ఎస్. నేతల వలసలు కాసేపు పక్కన బెడితే.. వయోభారం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ మునుపటి మాదిరి గా రాజకీయాల్లో యాక్టివ్ కాలేకపోతున్నారు. ఇక అసలు విషయానికొద్దాం..పార్టీ - మిగతా3లో

### మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో

## మంత్రి పొన్నం ప్రభాకర్

# ఆకస్మిక తనిఖీలు

- పెంచిన డైట్ చార్జీల తరువాత కామన్ మెనూ పై ఆరా
- విద్యార్థినుల తోకలిసి క్యూ లైన్ లో నిలబడి భోజనం
- జీవిత లక్ష్య సాధనలో ఎలా విజయం సాధించవచ్చని విద్యార్థినులకు స్టోరీస్
- చదువు తోపాటు ఆటలు, సైన్స్ ఇన్నోవేషన్ లో రాణించాలని సూచన
- ఆరోగ్యపరమైన అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశం



**హుస్నాబాద్, జనవరి 05 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు చేసారు. ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన తరువాత హాస్టల్ లలో అమలవుతున్న కామన్ డైట్ పై ఆరా తీశారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత తమకి నాణ్యమైన ఆహారం అందుతుందని కామన్ డైట్ లో మంచి ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వానికి విద్యార్థినులు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మెనూలో ఎక్కడ ఇబ్బంది రావద్దని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేయాలని కుటుంబాన్ని వదిలి వచ్చి దూరంగా చదువుకుంటున్న వారికి తల్లిదండ్రుల మాదిరిగా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ను డిగ్రీ వరకు అప్గ్రేడ్ చేయాలని కోరారు. వారికున్న పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే మైనారిటీ - మిగతా2లో

# ప్రగతి పథంలో హుస్నాబాద్

-మొదటిపేజీ తరువాయి

కమ్యూనిటీ మినీ స్పోర్ట్స్ హాల్ , అయ్యప్ప నగర్ లో యాదవ కమ్యూనిటీ రీడింగ్ రూం, మెడలయ్య వద్ద రజక కుట్టు యంత్ర శిక్షణ కేంద్రాలను శంఖు స్థాపన చేశారు. బురుజు వద్ద 3 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన రైతు బజార్ ను ప్రారంభించారు. కోటి రూపాయలతో వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన కవర్ షెడ్ గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి 18 కోట్లు టెండర్ అయి పనులు ప్రారంభం అయ్యేలా శంఖు స్థాపన చేసుకున్నమని తెలిపారు. భవిష్యత్ లో ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చేలా ఎల్లమ్మ చేరవు అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే గౌరవెల్లి ప్రాజెక్టు హుస్నాబాద్ లో చుట్టూ కొండలు పర్యాటకానికి ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. పట్టణంలో మరో 2 కోట్లతో అంబేద్కర్, గాంధీ, అనబేరి ప్రభాకర్, కొండా లక్షణ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసి జంక్షన్ లకు 50 లక్షల చొప్పున కేటాయించుకొని సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డు కి 50 లక్షలతో అభివృద్ధి, ప్రతి కుల సంఘాలకు 45 లక్షలతో కమ్యూనిటీ హాల్ లు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ లకు చేయాలని ఎల్లమ్మ చెరువు కట్ట మీద ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

చెరువు వద్ద ప్లాన్ ఆఫ్ యాక్షన్ కింద ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్కింగ్ తదితర వాటిని ఏర్పాటు చేస్తామన్నారు .ఎల్లమ్మ చెరువు నుండి పందిల్ల వరకు 3 కోట్లతో రోడ్డు నిర్మాణం చేస్తమని వెల్లడించారు. కార్యక్రమాలు చేపడతాం. మరో 17 కోట్లతో అరెపల్లి దగ్గర బతుకమ్మ ఘాట్, పల్లె చెరువు, కొత్త చెరువు సుందరీకరణ, పట్టణంలో మరింత అభివృద్ధి చేస్తమని తెలిపారు.

గణతంత్ర దినోత్సవం నుండి రైతు భరోసా అమలు:

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న రైతుల సంక్షేమానికి రైతు భరోసా కింద గతంలో ఉన్న 10 వేలను ఇప్పుడు 12 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు.

వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎన్ని ఎకరాలు ఉన్న 26 జనవరి గణతంత్ర దినోత్సవం నుండి రైతు భరోసా రైతులకు డబ్బులు పడుతాయన్నారు. భూమి లేని రైతు కుటుంబానికి సంవత్సరానికి 12 వేల చొప్పున వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఇస్తున్నామన్నారు.






గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవనీ, 26 జనవరి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయనీ నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం అవుతుందని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయి. సర్వే జరుగుతుందని ఇళ్ల కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. గురుకుల హాస్టల్ లకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు అందిస్తున్నామన్నారు. సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడపడంలో కాంగ్రెస్ కి అనుభవం ఉందన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చమని వడ్ల కొనుగోలు చేసిన 24 గంటల్లో పేమెంట్ చేశామని ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల కళ్ళలో సంతోషాన్ని చూస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు



-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ తాఫ్సిర్ ఇక్బాల్, ముఖ్యమంత్రి సెక్రటరీ షానవాజ్ కాసిం లతో విద్యార్థినులతో మాట్లాడించారు. విద్యార్థినులు చదువుల్లోన్ కాదు క్రీడలు, సైన్స్ ఇన్నోవేషన్ లోనూ రాణించాలని ఇటీవల సిఎం కప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను అభినందించారు. అన్ని గురుకుల పాఠశాలలో ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ తదితర వాటిని ప్రవేశపెడతామని తెలిపారు. జీవితంలో లక్ష్య సాధనలో ఎలా విజయం సాధించాలని గతంలో విజయం సాధించిన వారి జీవితాలను స్టోరీస్ చెప్పారు. విద్యార్థినులు స్టోరీస్ చెప్పారు. అందరూ తమ తెలివిని ఎలా ఉపయోగించుకోవాలో పలు ఉదాహరణ ద్వారా వివరించారు. తమ ప్రభుత్వం విద్య కు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వం ఏర్పడగానే ఉపాధ్యాయ నియామకాలు, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని అన్ని పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. దశాబ్ద కాలం తరువాత విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి డైట్ చార్జీలు పెంచి కామన్ డైట్ అందిస్తున్నామని తెలిపారు. ఇక్కడ దాదాపు విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ నేపథ్యం నుండి వచ్చిన వారే అని చెప్పడంతో క్యాబినెట్ లో రైతు భరోసా 10 వేల నుండి 12 వేలకు పెంచడం, భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఇస్తుందని చెప్పడంతో తమ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇస్తున్న భరోసాతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కన్ఫ్యూజన్‌లో గులాబీ కేడర్

-మొదటిపేజీ తరువాయి

వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, రెండు వారాల కిందట ఫ్యామిలీ సభ్యులతో కేసీఆర్ సమావేశమయ్యార. దీనికి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు మరో ముగ్గురు కీలక నేతలు హాజరయ్యారు. అనారోగ్యం, వయో భారం కారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఆలోచన బయటపెట్టారట. పార్టీకి కావాల్సిన సలహాలు మాత్రం ఇస్తానని, మీ ముగ్గురు పార్టీ వ్యవహారాలు చూసుకోవాలని చెప్పారట పెద్దాయన.ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా తాను కొద్దిరోజులు కంటిన్యూ అవుతానని అన్నారట. వీలు కుదిరినప్పుడు అసెంబ్లీకి వచ్చి వెళ్తానని, సమావేశాలు సైతం మీరే చూసుకోవాలని తెలిపారట. అయితే పార్టీలో ఎవరికి ఏయే పదవులు అన్నదానిపై నోరు ఎత్తలేదని తెలుస్తోంది.ఇటీవల మీడియాతో చిట్ చాట్ చేసిన కేటీఆర్, ప్రస్తుతం కేసీఆర్ రెస్టు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాదు పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని చెప్పడం వెనుక ఉద్దేశం ఇదేనని అంటున్నారు. దీంతో అధ్యక్షుడు పోటీకి కేటీఆర్-కవిత మధ్య పోటీ నెలకొందని తెలుస్తోంది.కార్యకర్తలతో సమావేశం పెట్టినప్పుడల్లా హార్డ్ కోర్ అభిమానులు మాత్రం కేటీఆర్ సీఎం.. కవిత సీఎం స్లోగన్ చేయడం కూడా అధిపత్యం ఎవరి ఎత్తులు వారు వేస్తున్నట్లు చెబుతున్నారు పార్టీ నేతలు. జరుగుతున్న పరిణామా లను గమనించిన కారు పార్టీ కార్యకర్తలు కాసింత డైలామాలో పడిపోయారు. రేపోమాపో స్థానిక ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల ముందు ఈ తరహా కన్ఫ్యూజన్ కరెక్ట్ కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనివల్ల కేడర్ చెదిరిపోయే




పరిస్థితి తలెత్తవచ్చని అంటున్నారు.పార్టీ వ్యవహారాలు కేటీఆర్-కవిత చుట్టూ తిరగడంతో హరీష్‌రావు మద్దతుదారులు ఆసక్తి గమనిస్తున్నారు. పార్టీలో ఇంత జరుగుతున్నా, తమ అభిమాన నేత నోరు మెదప పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీనిపై అప్పుడే పార్టీలో చిన్నపాటి చర్చ మొదలైపోయిందిఒకప్పుడు రూరల్‌గా బలంగా ఉండేది కారు పార్టీ. మొన్నటి ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఝలక్ ఇచ్చారు. ఈ క్రమంలో పార్టీలో అంతర్గత వ్యవహారాలు కేడర్‌తోపాటు నేతలకు మింగుడుపడడం లేదు. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వెయిట్ అండ్ సీ.

## క్రికెట్ ప్రారంభించిన ఎస్సై బాలకృష్ణ



చిన్నకోడూర్ ,జనవరి 5 (ప్రజా జ్యోతి):

మండల పరిధి రాముని పట్ల గ్రామంలో జేరిపోతుల రంగయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై బాల కృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు స్ఫూర్తిగా ఉంచడానికి సుబ్బనీయం. యువత కూడా ఆటపాటల్లోని అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఎలాంటి కొట్లాడకుండా మనస్థాపం పెట్టుకోకుండా అందరూ కలిసిమెలిసి .క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని సూచించారు. గెలుపొందిన వారికి ఫస్ట్ ,సెకండ్, థర్డ్ బహుమతులు అందజేయడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలోని తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్ ,మాజీ అధ్యక్షులు బొల్లం సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భానుచందర్, శివకుమార్, గణేష్, శిల్పరాజ్, మహేశ్, నరేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్వాల వెంకటేష్, కుటుంబ సభ్యులు లక్ష్మణ్ ,సూర్యప్రకాష్, జయప్రకాశ్ ,సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-రైతు భరోసా రూ.15 వేలు ఒకే దఫాలో అందజేయాలి

- ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్:

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..రైతుల పంట సాగుకు ఖరీఫ్ లో రూ,7,500లు రబీలో రూ,7,500లు రెండు పంటలకు సంవత్సరానికి రూ,15,000లు రైతు భరోసా కింద అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు సంవత్సరానికి రూ,12,000లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రైతు భరోసా రూ,15,000లు వెంటనే విడుదల చేయాలని, నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో అసంపూర్తిగా ఉన్న బసవేశ్వర ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని,అన్ని పంటల సాగుకు బోనస్ ఇవ్వాలని, సంవత్సరానికి వ్యవసాయ కూలీలకు రూ,12,000లు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సైతం అందించే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదల్గామ నగేష్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం,నాయకులు సంగప్ప,మల్గొండ్ల, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ లో ఎర్రజెండాకు పూర్వ వైభవం

- ఆ దిశగా పార్టీల నేతల అడుగులు
- యువ నేతల వైపు చూపు, లోకల్ ఎన్నికలే టార్గెట్
- పలు కార్యక్రమాలతో ప్రజలోకి
- పంచాయితీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి



జగదేవపూర్, 05 డిసెంబర్ (ప్రజాజ్యోతి)

ఒకప్పుడు ఎర్రజెండా పార్టీలకు తిగుల్ గ్రామము కెరాఫ్..ఉద్యమ చైతన్యం గల నేతలకు పుట్టినిల్లు..రాజకీయంగా ఆరితేరిన అనుభవాలు.. అధికార పార్టీలకు అవకాశం ఇవ్వని గ్రామం..వరుసగా ముప్పై ఏళ్ల వరకు ఆ గ్రామంలో ఎర్రజెండానే ఎగిరేశారు. కానీ మారిన రాజకీయాల నేపథ్యంలో పదేళ్లుగా ఎర్రజెండా పార్టీలు వెనుకబడి పోయాయి. తెలంగాణ ఉద్యమ పార్టీగా వచ్చిన టిఆర్ఎస్ కు అవకాశం కలిసొచ్చింది. ప్రస్తుతం ఎర్రజెండా పార్టీ అయినా సిపిఐ గ్రామంలో పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పలు కార్యక్రమాలతో ప్రజలోకి వెళ్తున్నారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామం..ఎర్రజెండా పార్టీలకు పెట్టింది పేరు..జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఈ గ్రామంలో సుమారు ముప్పై ఏళ్ల పాటు గ్రామంలో పరిపాలన చేశారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం జరిగిన తిగుల్ నుండి వందల సంఖ్యలో నాయకులు తరలివెళ్లుతారు. పదిహేను ఏళ్లు సిపిఎం పార్టీ నేత బాలకృష్ణరెడ్డి సర్పంచిగా పనిచేశారు. ఆయన హయాంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు . పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం, వివిధ అభివృద్ధి పనులతో పాటు హాస్పిటల్, హస్టల్ లను గ్రామంలో ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు. కాగా కమ్యూనిస్టు పార్టీలో చీలిక రావడంతో సిపిఐగా ఏర్పాటు చేశారు. సిపిఐ నేతగా దయానంద్ రెడ్డి బాధ్యతలు తీసుకుని పార్టీ బలోపేతం చేశారు. 1996లో సిపిఐ అభ్యర్థి బెల్లె భిక్షపతిని సర్పంచ్ గా గెలిపించుకున్నారు. అంతే కాకుండా పార్టీ తరపున గ్రామంలో పలు చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. భగత్ సింగ్ వర్ధంతిని జిల్లాలో ఎక్కడ లేని విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో యువత మొత్తం కమ్యూనిస్టు పార్టీల వైపు మొగ్గు చూపారు.

తెలంగాణ ఉద్యమం వల్ల..

2001లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రావడం వల్ల కమ్యూనిస్టు పార్టీ నుంచి యువ నాయకులంతా టిఆర్ఎస్ లో చేరారు. మలిదశ ఉద్యమంలో తిగుల్ నేతలు కీలకపాత్ర పోషించారు. 2001లో జరిగిన లోకల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులే సర్పంచ్, ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకున్నారు. దీంతో కమ్యూనిస్టు పార్టీ వెనుకబడి పోయింది. కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలు అంతంతమాత్రమే నిర్వహించారు. సిపిఐ నేత దయానంద్ రెడ్డి 2019 జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం సిపిఐ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. ముఖ్య నేత పార్టీ మారడంతో సిపిఐ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి. నలుగురు ఐదుగురు మాత్రమే మిగిలిపోయారు. సిపిఐ పార్టీ గ్రామంలో కనుమరుగు అవుతున్న సందర్భంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ తో సిపిఐ మిత్ర పక్షంగా ఉండడం వల్ల మళ్లీ బిఆర్ఎస్ నేత దయానంద్ రెడ్డి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి సొంతగూటికి చేరుకున్నాడు. సొంతగూటికి చేరుకోగానే మళ్లీ గ్రామంలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. కమ్యూనిస్టు భావాలు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు ఇటీవల పార్టీలో చేరారు. దీంతో తిగుల్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యక్రమాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రజల సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఇందిరమ్మ కమిటీలో సిపిఐ నేత మాజీ సర్పంచ్ భిక్షపతికి సభ్యులుగా ఉన్నారు. దీంతో గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని ప్రకటించారు.

పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి

త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికలపై గ్రామంలో సిపిఐ ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాగైనా పార్టీకి పూర్వ వైభవం తీసుక వచ్చి ఎన్నికల్లో పోటీ చేయాలని పార్టీ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ తో మిత్రపక్షం ఉన్నప్పటికీ రిజర్వేషన్ ను బట్టి పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. బిసికి అవకాశం వస్తే తప్పకుండా పోటీలో ఉండి గెలుచుకునేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. పార్టీలో ఎక్కువ యువత లేకపోవడం వల్ల యువతను పార్టీలో చేర్చుకునేందుకు గ్రామ యువకులతో రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇతర పార్టీలో అసంతృప్తి నేతలను మచ్చిగా చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా తిగుల్ గ్రామంలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకవస్తారా లేదా అనేది వేచి చూడాలి.

## ఘనంగా టిపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలు

జగదేవపూర్, 05 డిసెంబర్ (ప్రజాజ్యోతి)



పీటీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గజ్వేల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ యువజన మాజీ అధ్యక్షులు తీగుల్ గ్రామ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు అని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. రాష్ట్రంలో అన్ని సబ్బండ వర్గాలకు అతీతంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాందాపూర్ మాజీ, సర్పంచ్ భిక్షపతి, బిజీ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎం పి టి సి బరిగె నర్సింలు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, జగదేవపూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నపు దాసు, కొండపోచమ్మ డైరెక్టర్లు ఆశయ, చెక్కల నరేష్, వజ్రమ్మ రఘుపతి, సీనియర్ నాయకులు అబ్బు, అంజద్, కిష్టయ్య, వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, నాయకులు కొండయ్య, నర్సింలు, పూసల రవి, రతన్, నరేందర్, యువజన నాయకులు స్వామి, గౌస్, వెంకటేష్ , వెంకట్ రెడ్డి ,మహేష్, కిషన్, భాను, అనిల్, కార్తీక్ రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ అభివృద్ధి జరిగేనా

**అలంపూర్, జనవరి 05(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణం నియోజకవర్గ కేంద్రం. నియోజకవర్గ కేంద్రానికి ఉండవలసిన కార్యాలయాలు, పరిపాలన పరంగా ప్రాధాన్యత, వాటి నియమాలు అలంపూర్ లో కనిపించవు. అభివృద్ధి విషయంలో అలంపూర్ పట్టణం ఒక మండల కేంద్రం కంటే తక్కువ అనే చెప్పవచ్చు. ఈ ప్రాంతం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందా అని ప్రజలు ఎదురుచూస్తూనే ఉంటారు. అలంపూర్ అంటే ప్రధానంగా చెప్పుకునేది న్యూ ప్లాట్స్, గాంధీ చౌక్, ఆలయాలు మాత్రమే.అభివృద్ధి చెందిన కాలనీలు, సినిమా థియేటర్లు, పార్కులు, మినీ బాల భవన్, క్రీడా మైదానాలు అంటూ లేవు. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం శ్రీ జోగులాంబ దేవి ఆలయం. చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రాలుగా అలంపూర్ ఆలయాలు విరాజిల్లుతున్నాయి. అభివృద్ధి విషయంలో పాలించే పాలకులు ఉద్దేశపూర్వకంగానే వివక్ష చూపుతున్నారనే విమర్శలు ఇక్కడి ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ మంజూరైన కార్యాలయాలను ఇతర మండలాలకు మార్చడం, మంజూరు చేయాల్సిన కార్యాలయాలను మంజూరు చేయకపోవడం వంటి చర్యలు విమర్శలకు దారితీస్తున్నాయి. అలంపూర్ లో అభివృద్ధి అందరి ద్రాక్షగానే మారిందని చెప్పవచ్చు. అలంపూర్ అభివృద్ధి చెందడం లేదు.. విస్తరించడం లేదు. కొంతవరకు సిసి రోడ్ల నిర్మాణం జరిగినా, మిగిలిన సిసి రోడ్ల పనులు జరగలేదు. 2009 వరదల్లో పట్టణ ప్రజలు చాలా నష్టపోయారు. వరద బాధితులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని పాలకులు హామీ ఇచ్చారు. 15 సంవత్సరాలు గడిచినా ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు.వరద బాధితుల కోసం



కేటాయించిన 43 ఎకరాల్లో పెరిగిన కంపచెట్లను తొలగించడానికి లక్షల రూపాయలు ఖర్చు చేశారని తెలుస్తోంది. ఏ ప్రాంతమైన విస్తరించాలంటే కొత్తగా ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి. ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి, ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయడం వల్ల ఆ ఊరు విస్తరిస్తుంది. అలంపూర్ లో అలా జరగడం లేదని చెప్పవచ్చు. అలంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు వచ్చాయని చెప్పుకోవడానికి బాగుంది. ఆచరణలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. సంవత్సరాలుగా అభివృద్ధి పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినా పూర్తి చేయలేకపోయింది. మున్సిపాలిటీలో మేనేజర్ పోస్టు ఖాళీగా ఉంది. కమిషనర్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియడం లేదు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రత్యేక దృష్టి సారించి అలంపూర్ ను అభివృద్ధి వైపు నడిపించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

## సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్(SSf) రాష్ట్ర అధ్యక్షుడిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య

**అల్లాదుర్గం జనవరి 05 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ssf) రాష్ట్ర అధ్యక్షుడు గా బాన్సువాడ వేదాంత్ మౌర్య ఎన్నికయ్యారు. నూతన రాష్ట్ర కమిటీని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యుడు రవి అధ్యక్షతన ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత్ మౌర్య . గత 12 సంవత్సరాలుగా నిరంతరం ప్రజలలో ఉన్నటువంటి మూఢవిశ్వాసాలు, మూఢనమ్మకాలు, అసమానతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేస్తున్న సేవల ఫలితంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికవ్వడం సంతోషకరమని అన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం నెలకొల్పుతు, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ఎందరో మహానుభావులు కలలు కన్నా బావి భారతదేశం కోసం కృషి చేస్తున్న (ఎస్ ఎస్ ఎఫ్)ఒకటని రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం. బాధ్యత మరింతగా పెంచిందని నాపై విశ్వాసంతో ఇచ్చిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు

## భూమిలేని నిరుపేదలకు రూ. 12వేల ఆర్థిక చేయుత

**- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, జనవరి 05 (ప్రజా జ్యోతి):**

అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధిచేకూరుస్తున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను రూ 12 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడు తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అమ ల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవు తాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరి ంచు కుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ



చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## 6న ఖేడ్ ఏరియా ఆసుపత్రికి ఎమ్మెల్యే రాక



**నారాయణఖేడ్**

నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ముఖ్య అతిథిగా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రానున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ అన్నారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఈ నెల అనగా 6 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి పై జరుగనున్న సమావేశానికి ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ కమిటీ చైర్మన్, ఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి తో పాటు జిల్లా డిసిహెచ్ఎస్ కమిటీ సభ్యులు ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మహిళా సమాఖ్య సభ్యులు హాజరు కానున్నారన్నారు.

## పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అల్లాదుర్గం జనవరి 05 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ధనుంజయ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు జనార్ధన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, అల్లాదుర్గం, ముస్లాపూర్ ,గడిపిద్దాపూర్ ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, రమేష్ ,నర్సింలు రాష్ట్ర బాధ్యులు కృష్ణయ్య సత్యనారాయణ , ఉపాధ్యాయులు నాగరాజు. నాగభూషణం. రాజు .హలీం .స్వప్న .నిర్మల. విద్యాసాగర్.రాజేశ్వరరావు కృష్ణ వేణుమాధవ్ . చంద్రశేఖర్. రామకృష్ణ.నామ్య, ఖదీర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చపేట మోడల్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

**దుబ్బాక, 05 జనవరి, ప్రజా జ్యోతి**

తెలంగాణ మోడల్ స్కూల్ - లచ్చపేటలో 2025- 26 సంవత్సరానికి గాను 6 నుండి 10 తరగతుల లో ప్రవేశం పొందడానికి ఆన్లైన్లో ఈనెల 6వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు తెలిపారు. 6వ



తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10 తరగతులలో ఖాళీ అయిన సీట్లకు telanganams.cgg.gov.inఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసు కోవలన్నారు. ప్రవేశ పరీక్ష ఆధారంగానే అన్ని సీట్లు భర్తీ చేస్తామన్నారు.

## టీ జీ ఐ ఐసీ లో తిరుమల వే బ్రిడ్జితో ఇబ్బందులు

**– తిరుమల వే బ్రిడ్జి వద్ద లారీలు మరకుండా ఇబ్బందులకు గురవుతున్న వాహనాదారులు**



**మనోహరాబాద్, జనవరి 05 ( ప్రజా జ్యోతి)**

టీజీఐ ఐ సి పారిశ్రామిక వాడలో ప్రధాన కోడలి వద్ద తిరుమల వే బ్రిడ్జ్ ఏర్పాటు చేయగా అతి పెద్ద లారీలు రావడంతో ముప్పిరెడ్డిపల్లి కాల్లాకల్ ప్రధాన కూడలి వద్ద ఉన్న తిరుమల వే బ్రిడ్జ్ తో ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు వాహనదారు. నిత్యం వెబ్రిడ్జిపై బరువు జోక్ కాల్స్ ఏందిరా రేపు జోక్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఒరేయ్ విజ్జు నుంచి మల్లేటప్పుడు. వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీరితోపాటు పాదాచార్లకు తప్పని తిప్పలని రేపు బ్రిడ్జిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తిరుమల వే బ్రిడ్జ్ క్రమశిక్షణ మార్చుకొని తగినంత బరువుతో వచ్చిన లారీలాకే అనుమతి ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. వే బ్రిడ్జిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 నూతన అంబులెన్స్




**సిర్గాపూర్ జనవరి 05(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్సు అలోట్మెంట్ చేసినందుకు సిర్గాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ కి కాంగ్రెస్ నాయకులు కళ్యాణరావు పటేల్, మనిష్ పటేల్, శ్రీనివాస్ పటేల్, దేవకతే కిషోర్ రావు, సంతోష్ రావు, తేజ రావు, విట్టల్ రావు ఎస్సి సెల్ కృష్ణ, అబ్రార్, జమీల్ హుస్సేని, అజీమ్ గ్రామ ప్రజల తరపున ప్రత్యక ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.

## బొప్పన్ పల్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గంలో మండలం ఝరాసంగం పడిపోయిన విద్యుత్ స్తంభం అనే శీర్షికతో ఆదివారం ప్రజా జ్యోతి న్యూస్, సిరి పత్రికలో ప్రచురిత మైన కథనానికి అధికారులు స్పందించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు శనివారం మండలంలోని బొప్పన్ పల్లి చేరుకొని పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని పట్టించుకోని అధికారులు స్పందించి బొప్పన్ పల్లి గ్రామనికి చేరుకొని రైతులతో మాట్లాడారు. పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని పైకి లేపి ట్రాన్స్ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్దీక రించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన కృతజ్ఞతలు తెలిపారు.పత్రికతో స్పందించిన అధికారులు ప్రజల గోడు పట్టించు కోలేదు. ఇకనైనా ప్రజల ఆవేదనను స్పందించి అధికారులు ప్రజల కష్టాలు గుర్తించాలని వాపోయారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

**– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, జనవరి 05 (ప్రజా జ్యోతి):**

వనపర్తి పట్టణం వెంగల్ రావు కాలనీ, సాయి నగర్ కాలనీ పార్క్ లలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి శిరీష ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లడుతూ.. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మొదటగా అడ్వాన్సుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగమే ఫ్రీ బస్సు, ఇందిరా క్యాంటీన్లను కూడా మహిళలకు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే మహిళలను కోటీశ్వరులుగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని అన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను అభినందించడం జరిగింది. ముగ్గుల పోటీలో 47 మంది మహిళలు పాల్గొనగా ముగ్గురిని విజేతలుగా ప్రకటించడం జరిగింది. మొదటి విజేత కవిత (అమ్మ పల్లె) ని శాలువతో సన్మానించి ఆరువేల ప్రైజ్ మనీని ఇచ్చారు. అలాగే మిగతా విజేతలకు చాలువతో సన్మానించి ప్రైజ్ మనీని అందజేశారు. ముగ్గుల పోటీలను నిర్వహించిన కోట్ల రవి శిరీషని శాలువతో సన్మానించారు. ఈ




కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, జిల్లా మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, వనపర్తి జిల్లా కి సమస్యల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు లాయర్ బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, కౌన్సిలర్ పరశురాములు, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్, ఏఐపిసి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, శరత్, వెంకటేష్, అబ్దుల్లా, శరత్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల కార్మికులకు వేతనల్లేక విలవిల

**– నెలల తరబడి వేతనాలందక అవస్థలు**

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం తెల్లవారక ముందే ఊరూరా తిరుగుతూ.. చెత్తబండి వచ్చిందమ్మా..? చెత్తను బండి కెయ్యండమ్మా.. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వండమ్మ అంటూ.. పల్లెల్లో పేరుకు పోయిన అపరిశుభ్రతను తొలగిస్తూ పల్లెల్లో పారిశుద్యాన్ని మెరుగు పరుస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెల నెల వేతనాలు అందక వేదనకు గురవుతున్నారు. చాలీ చాలని వేతనాలతో సంవత్సరాల తరబడి సఫాయి కార్మికులుగా సేవలందిస్తున్న వేతనాలు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో కొన్ని మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామ పంచాయతీలకు వేధిస్తున్న నిధుల కొరత పంచాయితీ పారిశుద్య కార్మికులకు శాపంగా మారింది. కార్యదర్శులకు.. సవాలుగా మారిన ప్రత్యేక అధికారుల పాలన సర్పంచుల పదవీకాలం ముగియడంతో క్రమ పంచాయతీల పాలన.."ప్రత్యేక అధికారుల"తో కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతీ లకు నిధుల రాక నిలిచిపోవడం, అర కొరగా పన్నుల వసూళ్లు, రిజిస్ట్రేషన్ ల ద్వారా వస్తున్న అరకొర పన్నులతో గ్రామ పంచాయతీలను నెట్టుకు వస్తున్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీ పరిధిలో పరిశ్ర మలు, చిన్నపాటి పరిశ్రమల ద్వారా మొక్కుబడిగా పన్నులను వసూళ్లు చేయడం, కొందరు అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించడం గ్రామ పంచాయతీల నిర్వహణ సమస్య గా మారింది. రాష్ట్రంలోనే అతిపెద్ద మండలం ఝరాసంగం తెలంగాణ రాష్ట్రంలోనే 39 గ్రామ పంచాయతీలు, మరో ఐదు మధిర గ్రామాలతో ఝరాసంగం మండలం అతిపెద్దది. మండలంలో గత కొన్ని




సంవత్సరాలుగా దాదాపు 140 గురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగం, మేధ పల్లి తుమ్మలపల్లి కంబాలపల్లి కుప్ప నగర్ ఎల్గోయి నర్సాపూర్ కృష్ణాపూర్ మచునూర్ తదితర గ్రామాల్లో దాదాపు 3000 / 3500 కు పైగా జనాభా గలదు. ఝరాసంగం ( సోమవారము ), మచునూర్ ( ఆదివారం )లో వారాంతపు కూరగాయల సంత జరగనుంది. జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో ఉన్న అరకొర పరిశుద్ధ కార్మికులతోనే నెట్టు కొస్తున్నారు. దశాబ్దాలు, సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వ హిస్తున్న కార్మికులకు ప్రతినెల ఇచ్చే చాలీ చాలని వేతనాలు రూ:8500 / 9500 సైతం సకాలంలో అందక పోవడంతో అవస్థలు పడుతున్నారు. పండగలు, పర్వదినాలకు సైతం వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. కుటుంబ పోషణ పెను భారంగా మారిందని, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని, ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి.. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు.. "వేతన.. వేదనలు" తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**– ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 05:**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ సీనీ దాయర్ నాయకులు శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారి గంగాధర్ సంతోష దంపతులు కుటుంబ సమేతంగా ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పంచామృత అభిషేకం తో పాటు పనులు పూలతో పుష్పాసన చేయడం జరిగింది తమ పెళ్లిరోజు సందర్భంగా దేవాలయని సందర్శించి పూజలు చేయించుకోవడం సంతోషకరంగా ఉందని దాంతోపాటు తమ అదృష్టంగా భావిస్తున్నామని బండారి సంతోష గంగాధర్ చట్టం ప్రతినిధులు మాట్లాడుతూ అన్నారు ఈ పుణ్యక్షేత్రానికి వందలాదిమందిగా భక్తులు వస్తుంటారని ముక్కులు చెల్లించుకోవడంతో పాటు అనుకున్నవి తప్పకుండా నెరవేరుతుందని వారు అంటున్నారు బస్వాపూర్ శివారులో మీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధి కోసం తప్పకుండా సహకారం అందిస్తామని బండారి సంతోష గంగాధర్ అన్నారు .

# ఝరాసంగం సంఘం మండలంలో ఎమ్మార్పియస్ కమిటీ

**– ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం నాన్చివేత ధోరణి మానుకోవాలి**

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడు తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పును సంకన వేసుకొని హైదరాబాద్ కు తరలి లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం గుండెలు అదిరేలా లక్ష డప్పులు మోగించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై నాచ్చివేత ధోరణి మానుకొని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా ఝరాసంగం మండలం లో అంబేద్కర్ విగ్రహం ముందు కమిటీ వెయ్యడం జరిగింది. మండల అధ్యక్షులు గా, మైకల్ మాదిగ, ఉపాధ్యక్షులుగా తరుణ్, వినయ్, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, హనోక్, కార్యదర్శులుగా నరేష్, జైపాల్, శ్రీనివాస్ కమిటీ సభ్యులు, శాంసన్, చిన్న, పాల్, శ్రీకాంత్,



ప్రసన్న కుమార్, అభిషేక్, దాస్, సాయి, శ్రీధర్, నాని, అరుణ్, ప్రమోద్ కుమార్, నర్సింములు, విక్రమ్, వినోద్, చరణ్, పేతురు, సునీల్, రంజిత్ దేవరాజ్, ప్రదీప్, శ్రీకాంత్, మనోజ్ కుమార్, రూబెన్, నెల్సన్ మాదిగలు ఇట్టి కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రజలను కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**– ప్రజలు రైతులు కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ నిజాయితీ రాజకీయాలు చేస్తున్న సిపిఎం**

**– సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

దేశంలో రాష్ట్రంలో పాలక పార్టీలు పూర్తిగా ప్రజలు కార్మికులు, రైతులు వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోకుండా పెద్ద ఎత్తున ఇబ్బందుల గురి చేస్తున్నాయని పెట్టుబడి దారులు కార్పొరేట్ల ప్రయోజనాలకే పని చేస్తున్నాయి తప్ప ప్రజలు కార్మికుల సమస్యలపై పనిచేయటం లేదని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే మార్గమని ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం దేశవ్యాప్తంగా పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. నిన్న సాయంత్రం జహీరాబాద్ శ్రామిక్ భవన్లో ఏర్పాటు చేసిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సిపిఎం పాత్ర అంశం పై సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు కార్మికులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కేవలం సిపిఎం మాత్రమే శక్తి వంచన లేకుండా పోరాడుతుందని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీలు, పాలక పార్టీలు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించా యని పెట్టుబడుదారులు కార్పొరేట్లు ఇచ్చే నిధులకు దాసోహమై వారికి అనుకూలం గా నిర్ణయాలు చేస్తున్నాయని అన్నారు.



కోట్లాదిమంది కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలని, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాల యాపన చేస్తుందని, ప్రజా సమస్యల పై చర్చించాల్సిన పార్టీలు కేవలం రాజకీయా లను మాత్రమే చేస్తున్నాయని అన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ సిపిఎం మాత్రమే ప్రజలు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజల సమస్యలపై నికరంగా పోరాడుతుందని భవిష్యత్తు లోనూ పోరాడుతుందని అన్నారు. కార్పొరేట్స్, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పాలక పార్టీలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈనెల 25నుండి 28వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి బి .రాంచందర్ కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, దశరథ్, వీరయ్య గౌడ్, కౌడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటా





**– ఎమ్మెల్సీ అభ్యర్థి మార్పడ్గ చేన్న కృష్ణ రెడ్డి**

**దుబ్బాక, 05 జనవరి, ప్రజా జ్యోతి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ మ్యాథ్స్ ప్రొఫెసర్ మార్పడగా చేన్న కృష్ణారెడ్డి ఉమ్మడి మెదక్, కరీంనగర్,నిజామాబాదు,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్న సందర్భంగా తెలంగాణ యువశక్తి ఆధ్వర్యంలో స్వగ్రామమైన రామక్కపేటలోని మున్నూరు కాపు సంఘంలో గ్రామంలోని కుల పెద్దలు, యువజన సంఘాలు, పట్టభద్రులతో కలిసి ఆశీర్వాద సభను ఏర్పాటు చేశారు. పుట్టిన ఊరు మన పుట్టిన నెల రామక్కపేట కాబట్టి రామక్కపేట అంటే గ్రామం ఎంతో అభిమానం ఉన్నది మొదటగా మన గ్రామంలోనే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నా మీ ద్వారా ప్రచారం చేసి ఆశీర్వాదముతో తప్పకుండా గెలుస్తున్న ఇదే మన గ్రామంలో విజయోత్సవ సభను నిర్వహించుకుందామని దీమా వ్యక్తం చేశారు. నేను ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటానని అన్నారు. ప్రభుత్వ పాలనపరంగా సంక్షేమ అభివృద్ధి పరంగా మీకు తోడుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు,తెలంగాణ యువశక్తి టీం సభ్యులు, రామక్కపేట గ్రామ పెద్దలు యువకులు,వివిధ కుల సంఘాల నాయకులు వివిధ యువజన సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ప్రభంజనం




**దుబ్బాక, 05,జనవరి, ప్రజా జ్యోతి**

రాష్ట్రస్థాయి ఇంటర్ డోజో కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 14 బంగారు పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు , అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జీ కే ఆర్ గార్డెన్ లో రాష్ట్ర సాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య, వర్షిని, విహాన్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లక్షిత, అర్చన . ఎంపీపీ ఎస్ స్కూల్ చరణ్, భవ్య శ్రీ, అక్షిత, అక్షయ. సరస్వతి గ్లోబల్ స్కూల్ రిషిక్, భరద్వాజ్. గాయత్రి వివేకానంద విద్యాలయం మనస్విన్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్. ఋషి విద్యాలయం శ్రేయన్ష్ బంగారు పథకాలు సాధించారు. బంగారం పతకాలు సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, ప్రతాప్ సింగ్, అశోక్, నవీన్ కుమార్, హరి అభినందించారు.

# పార్టీని పటిష్టం చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**– మండల బిజెపి అధ్యక్షులు తాంద్ర రవీందర్**

**– మేడిపల్లిలో బూత్ అధ్యక్షుల ఎన్నిక సమావేశం**



**నియాచారం, జనవరి 05 (ప్రజాజ్యోతి):**

గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బిజెపిని మరింత పటిష్టం చేస్తూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల బిజెపి అధ్యక్షులు తాంద్ర రవీందర్ అన్నారు. ఆదివారం మేడిపల్లిలో బూత్ అధ్యక్షుల ఎన్నిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో రవీందర్ పాల్గొని బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 23వ బూత్ అధ్యక్షులుగా బన్నే సురేష్, 24వ అధ్యక్షులుగా వంగూరీ శ్రీశైలం, 25వ బూత్ అధ్యక్షులుగా కొంపోజు శ్రీనివాస్ చారి, 26వ బూత్ అధ్యక్షులుగా దంతోజు వినోద్ చారీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపిని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అయ్యేలా సమిష్టిగా కలిసికట్టుగా నిత్యం ప్రజలతో మమేకమై పని చేయాలని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకునేలా అహర్నిశలు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎన్నుకున్న వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముంత జంగయ్య, సీనియర్ నాయకులు బూర యాదయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వంగూరి జంగయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారాయణ

చేవెళ్ల జనవరి 05(ప్రజా జ్యోతి):



మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వెజ్ బోర్డు మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ ఆదివారం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగాలన్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన ప్రశ్నించాలని సూచించారన్నారు.

## కోనాపూర్ లో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

-ఎమ్మెల్యే సహకారంతో అన్ని వార్డులో అభివృద్ధి పనులు



తాండూర్ జనవరి 5 ప్రజా జ్యోతి:

తాండూర్ మండలం కోణాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం నిధులతో చేపట్టిన సిసి రోడ్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ వెంకటేష్, కే రాజు గౌడ్, ఆర్ వెంకటయ్యల సమక్షంలో పనులకును ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలోని అన్ని వార్డులలో సిసి రోడ్డు డ్రైనేజీ పనులను చేపడతామని చెప్పారు. పంచాయతి పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణలో ఆదివారం రోజు కోణాపూర్ గ్రామంలో రూ 5లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఇంటి నుండి బోనమ్మ దేవాలయం వరకు నిర్మించే సిసి రోడ్డు పూర్తి చేయడంతో ఆ వార్డు ప్రజల ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.

## కేటిఆర్ ను కలిసిన సిని హీరో అనిల్



జగదేవపూర్: 05 డిసెంబర్ (ప్రజాజ్యోతి)

మాజీ మంత్రి కేటీఆర్ ను ఆదివారం హైదరాబాదులోని జగదేవపూర్ మండలం అలిరాజుపేటకు చెందిన పల్లెటూరు హీరో అనిల్ మొగిలి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇది ప్రజా పాలన కాదు, దగా పాలన.

(ప్రజా జ్యోతి)/జనవరి/5

గత సంవత్సర కాలంగా అధికారంలో కొనసాగుతున్న శ్రీ రేవంత్ రెడ్డి సర్కారు సావు కబురు సల్లగా చెప్పినట్లు, మా ఆర్థిక పరిస్థితి ఏమి బాగాలేదు అర్థం చేసుకోండని చెప్పి ప్రెస్ మీట్ ముగించిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు. క్రిష్ణ మండల కేంద్రంలో లో ఏర్పాటుచేసిన పాత్రికేయ మిత్రుల సమావేశంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ లు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర గార్లు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్న శ్రీ రేవంత్ రెడ్డి గారు రైతు బంద్ మూడు సీజన్లకు ఇవ్వాలని అడిగి, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు 7,500/- ఇస్తామని, సంవత్సరానికి 15,000/- రూపాయలు ఇస్తామని కనబడ్డ ప్రతి గుడి మీద ప్రమాణం చేసి, సంవత్సరకాలంగా రెండు సీజన్ల డబ్బులు ఎగురగొట్టి, ఇప్పుడు ఖజానాలో డబ్బులు లేవని 15,000/- రూపాయలుఇవ్వలేము, 12,000/- రూపాయలు ఇస్తామని మాట మార్చిన రేవంత్ రెడ్డి గారి దగా పాలనను చూసి తెలంగాణ రైతాంగం కన్రు కాల్చి వాత పెట్టాలని చూస్తోంది.



1. రెండు లక్షల రుణ మాఫీ చేయలేదు
2. కౌలు రైతులకు 12,000/- ఏమైంది
3. మహిళలకు 2,500/- ఇవ్వలేదు
4. ఆటో యజమానులకు 1,000/- ఊసేలేదు
5. డిగ్రీ పూర్తయిన విద్యార్థినులకు స్కూటీలేమైనవి
6. తులం బంగారమేది
7. వృధాప్యపింఛన్లు 4,000/- ఏమైనవి
8. డబుల్ బెడ్ రూముల విషయమేమైంది
9. 24 గంటల కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలువదు
10. దొడ్డు వడ్లకు బోనస్ ఎందుకివ్వలేదు

ఆర్థిక వ్యవస్థ పైన అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలు, గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు గుణపాఠం చెప్పే రోజు ఎంతోదూరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వన్ని దుయ్యబట్టారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్,ముజ్జిగ సురేష్, జెగ్గిలి ఉసెనప్ప,జి శ్రీనివాస, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, డీకే కిష్టప్ప, నారాయణ బట్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, శంకరయ్య శెట్టిబి శంకరప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్లో ఇచ్చిన హామీల మేరకు వాగ్దానాలు అమలు చేయాలి

- రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా ఏంటో చాటుతాం
- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్:



గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసా రూ.15000 ఇవ్వాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు హామీలు ఇచ్చి నేడు రైతులను మరియు ప్రజలను మోసం చేస్తుందని అని అన్నారు, పూట ఒక మాట్లాడుతూ కాలయాపన చేస్తూ హామీలను ఎగ్గొడుతున్నారని అన్నారు, రైతులను 15వేల ఇస్తానని మాట ఇచ్చి నేడు 12000 ఇస్తానన్న చెప్పడం సిగ్గుచేటని అని అన్నారు. హామీలను ఎగ్గొడుతున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని ప్రజలు ఓటు వేసి మోసపోయారని మరోసారి గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది అని సంవత్సరానికి 15,000 రూపాయలు రైతు భరోసా పథకం కింద ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ నిలబెట్టుకుని జనవరి 26 రోజున రైతులందరికీ రైతు భరోసా కింద 15,000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు పటేల్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు నవాబు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ విఠల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుల, మాజీ సర్పంచులు సంగప్ప, మాణిక్ రెడ్డి, రాజు,సల్మాన్, మల్గొండ తదితరులు ఉన్నారు.

# విలేకరులకు పోలీసుల ఆహ్వానం కరువు...

- జీడిపల్లి గ్రామంలో వెంకటరమణ అన్న బిజినెస్మెన్ 68 సీసీ కెమెరాల ఏర్పాటు
- జిల్లా ఎస్పీ ప్రారంభానికి విచ్చేసిన మీడియాపై వివక్ష చూపుతున్న పోలీసులు
- ఎస్పిపిఆర్ఓ కు పలుమార్లు ఫోన్ చేసిన పట్టించుకోని వైనం

మనోహరాబాద్, జనవరి 05 ( ప్రజా జ్యోతి )



మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ మేడ్చల్ బిజినెస్ చేస్తున్నారు. దీంతో వెంకటరమణ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో జీడిపల్లి గ్రామంలో 68 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆదివారం, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ను ప్రారంభానికి ఆహ్వానించగా పోలీస్ శాఖ యంత్రాంగం మీడియాకు సమాచారం ఇవ్వలేదు. దీంతోపాటు మనోహరాబాద్ మండల్ విలేకరులకు విలువలు కరువాయా అనే అంశంలో పలువురు చెవులు కోరుకున్నారు. ఎస్పీ పి ఆర్ వో కు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం శోచనీయం. స్థానిక ఎస్సై కి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం మరో విశేషం అని. పలు విమర్శలు వినిపిస్తున్నాయి ఇదిలా ఉంటే రోజు రోజుకు స్థానిక ఎన్నికల్లో పోలీసులు ఎలాంటి సమాచారం మీడియాకు ఇవ్వరేమో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా 4 హిట్లర్ అంటే జర్నలిజమని పోలీసులు తెలుసుకోవాలని లేకపోతే వారికి కూడా చట్టాలు తెలియని పలువురు విమర్శించే ప్రసక్తి లేవనెత్తుద్దని మీడియా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పార్టీ కోసం అందరు కృషి చేయాలి

- రానున్న సంస్థ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం
- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏం. రాజేశ్వర్

సంగారెడ్డి, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లాలో తమ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఆదివారం నాడు సంగారెడ్డిలో కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సమావేశానికి సభాధ్యక్షు లు సంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ జిల్లాలో సంస్థ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చా లని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై అక్రమ కేసులు బనా యిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతున్నందున అక్కడ ఓటర్ లిస్ట్ లను పేర్లను బిజెపి ప్రభుత్వం తొలగిస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో వార్డులలో తమ పార్టీ బలపేతం కృషి చేయాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల పై దాడులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు వృద్ధులకు వికలాంగులకు నెలకు 5000 పింఛన్ పంపిణీ చేయాలని



ఆయన సూచించారు. అనంతరం సంగారెడ్డి పట్టణ మహిళా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం పథకాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలో పార్టీ బలోపేత కోసం తమ వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. పార్టీలో మేధావులు ప్రజలు మహిళలు పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మి శోభ గీతా ప్రమీల చంద్రకళ రమాదేవి నిర్మల రమేష్ శివ ప్రశాంత్ సిద్దు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సదాశివపేట సంగారెడ్డి పట్టణా లకు చెందినవారు మహిళలు కార్యకర్తలు పార్టీలో చేరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

- 1999 -2000 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక
- 25 ఏండ్ల తరువాత సిల్వర్ జూబ్లీ వేడుకలు

మొయినాబాద్,జనవరి05 ( ప్రజా జ్యోతి )

వారంతా పూర్వ విద్యార్థులు... 26 ఏండ్ల తరువాత ఒకే వేదిక మీద 35 మంది ఉపాధ్యాయులు...130 మంది పూర్వ విద్యార్థులు కలుసుకుని గురువులకు పాదాభివందం చేసుకుని ...పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయతలతో అనురాగాలను పంచుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ మున్సిపాలిటీలో ఉన్న శ్రీ విద్యా అరణ్య ఆవాస విద్యాలయం(శారదా దామం) పాఠశాలలో 1999-2000 బ్యాచ్ చెందిన 150 మంది పూర్వ విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లారు. 25 ఏండ్ల తరువాత వారు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలని గత రెండు నెలలుగా శ్రమించి అందరిని సమీకరించారు. ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని అజీత్ నగర్ గ్రామ రెవెన్యూలో గల ఓ వ్యవసాయ క్షేత్రంలో కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. విద్యా బుద్ధులు చెప్పి గురువులకు



ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా గురువులతో పాటు పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. 25 ఏండ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరిని ఒకరు తమ పూర్వపరాలను తెలుసుకోవడంతో పాటు కుటుంబ వివరాలను...ఉద్యోగ...ఉపాధి... కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజంతా ఎంజాయ్ గా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాలాల జైపాల్ రెడ్డి .చింతకింది ప్రవీణ్ రెడ్డి, పోలపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఆనంద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్. కరుణాకర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు ఇంద్రేశం సన్నిధిలో ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

- భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం
- శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు
- వీడ్కోలు పలికిన స్వాముల గ్రామస్తులు తల్లిదండ్రులులి

మొయినాబాద్ జనవరి 05 (ప్రజా జ్యోతి)

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చిలుకూరు ఇంద్రేశం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మండల మహా పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి నరసింహ గౌడ్ హిరన్ గురు స్వామిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ ప్రధాని అర్చకులు సి.ఎస్ రంగరాజన్ స్వామి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , పాల్గొని రంగరాజన్ స్వామి మాట్లాడుతూ శబరిమలై యాత్రకు వెళ్తున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అందరిలో పెరగాలని ఉన్నారు ఆదివారం చిలుకూరు గ్రామ సమీపంలోని ఇంద్రేశం సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు గ్రామస్తులు స్వాముల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు. 17,14 వ పడి గురు స్వాములు నరసింహ గురుస్వామి హిరాన్ గురు స్వామి శేకర్ గురు స్వాములతో కలసి



బయలుదేరి వెళ్లారు. స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగెరి మల్లేష్, సహదేవ్ గౌడ్ దర్గా నరేందర్, , సుభాష్ గౌడ్ డబ్బా రాములు ముదిరాజ్, గిరిధర్ , పుట్నాల విటల్,దర్గా నరేందర్, సంగెరి కిరణ్, రిపోర్టర్ రాంపల్లి సంతోష్ కుమార్ చారి, పుట్నాల దాస్ గౌడ్, వడ్ల బాల చారి, గౌర యాదగిరి, సంగెరి మల్లేష్, బండారి విక్రమ్ రెడ్డి, అభిలాష్ గౌడ్, వడ్ల రమేష్ చారీ, మధుసూదన్ రెడ్డి,కడుమూరి మల్లా రెడ్డి, మందుల నరేష్, కొయ్యడా శ్రీనాథ్, గోపికాంత్, దర్గా గోపాల్, సన్నిధానం స్వాములు గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు .

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తీక గౌడ్



అక్బర్ పేట భూంపల్లి, 05 జనవరి,ప్రజా జ్యోతి

అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామంలో మాజీ ఎంపీటీసీ కమటం లక్ష్మీనారాయణ కుమారుడు యాదగిరి (42) కొద్ది రోజుల క్రితం పొలంలో కరెంట్ షాక్ తగిలి మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం పలువురు బాధిత కుటుంబా లను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వెంకట రెడ్డి, అనిల్ గౌడ్, రైతు సమన్వాయకర్త కమిటీ అధ్యక్షుడు .లక్ష్మణ్, తిరుమల గౌడ్, రాజు, ప్రవీణ్ సేటు, చందు, మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా కోకో క్రీడా సంఘాలకు ఆహ్వానం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన రిజిస్ట్రేషన్ చేసుకున్న కోకో క్రీడా సంఘాలు అసోసియేషన్లు కోకో క్లబ్బులకు ఉమ్మడి మెదక్ జిల్లా కోకో అసోసియేషన్ ఆహ్వానం పలుకుతుందని అడహక్ కమిటీ కన్వీనర్ మహేందర్ రావు తెలిపారు ఈనెల ఏడవ తేదీ లోపు సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా పరిధిలోని గ్రామీణ మండల పట్టణ జిల్లా అసోసియేషన్స్ కోకో క్లబ్బు దరఖాస్తు చేసుకోవాలని కోరారు మరిన్ని పూర్తి వివరాల కోసం ఉమ్మడి జిల్లా అడహక్ కమిటీ సభ్యులు నాగరాజు 9866546563 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

## కేటీఆర్ ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



మర్కూక్ జనవరి 05(ప్రజాజ్యోతి)

మర్కూక్ మండలంలో బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకుడు రాజేశ్వరరావు, మర్కూక్ మాజీ సర్పంచ్ భాస్కర్, ధర్మారం మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్, నాయకులు కృష్ణబోయిని మురళి ఆదివారం మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్ ను హైదరాబాదులో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిల్లలను బాల కవులుగా తీర్చిదిద్దడం స్ఫూర్తిదాయకం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

పెందోట బాలసాహిత్య పీఠం పిల్లలను బాల కవులుగా బాల రచయితలుగా తయారు చేసే విధంగా స్ఫూర్తిగా ఉందని డాక్టర్ కాసర్ల నరేష్ రావు అన్నారు.శ్రీ వాణీ సాహిత్య పరిషత్, పెందోటి బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివారం పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమము పిల్లలకి ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. ఎర్రోజు వెంకటేశ్వర్లు, బైతి దుర్గయ్యలు మాట్లాడుతూ ఈ పుస్తకాల గురించి ఇవి వాళ్ళ కవితలు రేపటికీ ఇవి సోపానాలు అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కవితా పోటీలలో పాల్గొన్న పాఠశాలలో 15 పాఠశాలలు న్యాయన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ బహుమతి ప్రోత్సహితులు విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం, నగదు, బహుమతులు అందజేశారు. పెందోట బాల సాహిత్య పీఠము అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలు రేపటి తరానికి కాబోయే కవులు అన్నారు. వారు సరళంగా చక్కగా రాయగలిగితే ఎలాంటి సమాజం కావాలో అలాంటి సమాజాన్ని సృష్టించుకోవడం వారి చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నవెల్లి రాజమౌళి, ఐత చంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాడూరు వాగు పై బ్రిడ్జి నిర్మించాలి

– భువనగిరి ఎంపీ ని కలిసి వినతిపత్రం అందజేసిన తాడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేర్యాల ప్రజాజ్యోతి:

చేర్యాల మండలం తాడూరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బీసీ కమిషన్ సభ్యురాలు బాల్ లక్ష్మీతో కలిసి తాడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడిగే నరసింహులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడిగే మహేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామలింగం, యూత్ అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజేందర్, కర్ణాకర్ , కనకయ్య విజేపాల్ రెడ్డి ఉన్నారు

# చైనా మాంజాను అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

చేర్యాల ప్రజాజ్యోతి :

పట్టణంలోని (క్రైట్స్) పతంగుల దుకాణాలలో ఆదివారం తనిఖీలు చేశారు చేర్యాల ఎస్ఐ నిరేష్ఈ సందర్భంగా ఎస్ఐ నిరేష్ ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఎవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న దయల్ 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం సూచించారు.

# స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో "వైకుంఠ ఏకాదశి " ఉత్సవం

– ఉత్సవం పత్రిక ఆవిష్కరణ

సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :



పుల్లూరు గ్రామం లోని బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో ఈ నెల 10 న వైకుంఠ ఏకాదశి రోజున "వైకుంఠ ఏకాదశి ఉత్సవం", ఉత్తర ద్వార దర్శన ఉత్సవం జరుగుతుందని దేవాలయం వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి శ్రీనివాసా చారి, పుల్లూరు బండ దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య గౌడ్, గ్రామ నాయకులు కుమ్మరి రాములు, తాజా మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,కోడూరి శ్రీనివాస్, సుధాకర్ ముదిరాజ్, శ్రీకాంత్, బాలు తెలిపారు.. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఆదివారం కార్యక్రమ ఆహ్వాన పత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశపారంపర్య అర్చకులు కల్వకుంట్ల రంగాచార్య, దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శుక్రవారం పుల్లూరు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. పుష్య మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. శ్రీమహావిష్ణువును ముక్కోటి దేవతలు కోరిన మేరకు మహావిష్ణువు ఈ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా ముక్కోటి దేవతలకు, సకల ప్రాణికోటికి దర్శనం ఇవ్వడానికి అంగీకరించి దర్శనం ఇచ్చిన పవిత్రమైన రోజుఅని తెలిపారు.వేద కాలం నుంచి మొదలుకొని వేల సంవత్సరాలుగా ఈ రోజున ముక్కోటి దేవతలు వివాహ విష్ణువును ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుంటారు. కలియుగంలో ఆ రోజున భక్తులందరికీ కూడా ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వడం జరుగుతోంది. అన్నారు భాగంగా శ్రీ వైష్ణవ సాంప్రదాయాన్ని ఆచరించే అన్ని దేవాలయాల్లో ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామిని దర్శనం ఇప్పించడం జరుగుతోంది. అందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వేల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసిన పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం జరుగుతోంది. ఈ రోజున ప్రాచీన దేవాలయమైన పుల్లూరు బండ దేవాలయ ఉత్తర ద్వారం గుండా లక్ష్మీ నరసింహ స్వామిని, కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా ఈనెల 10 వ తేదీన పుల్లూరు బండపై వైకుంఠ ఏకాదశి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే శుక్రవారం రోజున ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకము, అలంకరణ జరుగుతాయని తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను శావ పై ఊరేగింపు నిర్వహించి ఉత్తర ద్వారం గుండా స్వామిని దేవాలయంలోకి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అటు పిమ్మట దేవాలయానికి వచ్చే భక్తులందరికీ ఉత్తర ద్వారం గుండా లక్ష్మీ నరసింహ స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం ఐదున్నరకు దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మహా పవిత్రమైన ఈ రోజున భక్తులు స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తాము కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున జరిగే ఉత్సవంలో, ఉత్తర ద్వార దర్శన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

– జిల్లా కార్యదర్శి:ఎద్మ శ్రీను యాదవ్

నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ తెలిపారు.30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాలలో 20 మంది క్రీడాకారులు పాల్గొని 8 పతకాలు సాధించారని అన్నారు. గెలుపొందిన క్రీడాకారుల వివరాలు 30 సంవత్సరాల విభాగం లో శివ కుమార్ 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రో లో రజత పతకం,35 సంవత్సరాల విభాగం లో రాందాస్ 5కిలోమీటర్ల నడక లో రజత పతకం,10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం,బాలరాజు 5 కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం,40 సంవత్సరాల పైబడిన విభాగం లో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్ లో రజత పతకం,అంజనేయులు జావెలిన్ త్రో లో కాంస్య పతకం,45 సంవత్సరాల పైబడిన విభాగంలో అంబోజు అనీల్ కుమార్ 800 పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను



మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, జాయింట్ సెక్రెటరీలు పరశురాముడు, సుభాషిణి, రాజన్ గౌడ్, కోశాధికారి బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి జెడ్పి బాలుర పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు కోఆర్డినేషన్ కమిటీ ఎంపిక

జడ్చర్ల : జనవరి 5 (ప్రజా జ్యోతి)



బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలను జరుపుకొనుంది ఇందులో భాగంగానే పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల లో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు ఇందులో భాగంగా పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు పలు కమిటీలు వేయాల్సిన అవశ్యకత ఉందని అందులో భాగంగానే కోఆర్డినేషన్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీ మార్గ నిర్దేశం లోనే మిగతా కమిటీలను ఏర్పాటు చేసి వీరి సూచనల మేరకు శతాబ్ది ఉత్సవాలు విజయవంతానికై మిగతా కమిటీ పని చేయాల్సి ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు బాదేపల్లి బాలుర జిల్లా పరిషత్ పాఠశాల శతాబ్ది ఉత్సవాల కోఆర్డినేషన్ కమిటీ లో చంద్రకళ జిహెచ్ఎం మంజులాదేవి ఎంఈఓ రఘురాం గౌడ్ కౌన్సిలర్ కృష్ణ రమణ చార్యులు ఈ జగదీశ్వర్ వెంకటేష్ కంచుకోట ఆనంద్ శ్రీహరి కాల్వ రామ్ రెడ్డి శ్రీ దత్తు జి జయ ప్రకాష్ మెడిశెట్టి రామకృష్ణ గోనెగ రాధాకృష్ణ అర్జున్ రెడ్డి వెంకటేష్ పరమటయ్య మౌనిక సంతోష్ చారి లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలను పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

**-ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, తెలంగాణ ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఏ పీ జితేందర్ రెడ్డి**

జడ్చర్ల : జనవరి 5 (ప్రజా జ్యోతి)

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు మరియు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో పిఆర్టియు తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నిధులను కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామని అదేవిధంగా ఉపాధ్యాయుల నియామకం కూడా చేయడం జరిగిందని, క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, త్వరలో మహబూబ్ నగర్ జిల్లాలో సైనిక్‌స్కూల్ మరియు నవోదయ పాఠశాలలను ప్రారంభిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదివే పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పిఆర్టియు తెలంగాణ ఆధ్వర్యంలో సన్మానించారు. పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి తదనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శంకరంపేట యుగంధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, భూపతి సింగ్ ఆధ్వర్యంలో జితేందర్ రెడ్డి



ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శ్యామ్ బాబు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెంచ రాఘవేందర్, జైపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమనాథ్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సిములు, అడ్డాకల్ అధ్యక్షుడు దండు రాఘవ, నవాబుపేట అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ సుందర్ రెడ్డి, రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు మహేష్, హన్వాడ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, పర్వతాలు, మూసాపేట మండల ప్రధాన కార్యదర్శి సురేష్, మహబూబ్ నగర్ మండల ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, చౌదర్ పల్లి సురేష్, దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల బాధ్యులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం.ఐ.ఎం. పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలి: శాసనసభ్యులు అక్బరుద్దీన్

కల్హే ర్. 5. జనవరి. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏం.ఐ.ఎం. పార్టీని బలోపేతం చేయాలని. ఒక సైనికుడిగా పార్టీ ప్రతిష్ట పార్టీని బలంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి చేయాలి. ప్రతి బలహీన బడుగు వర్గాల అభివృద్ధి కొరకు. చిన్న సన్న కారు రైతుల మేలు కొరకు. అందరికీ అండదండలగా ఉంటూ సమాజ సేవ చేయడమే ఎం.ఐ.ఎం పార్టీ ముఖ్య ఉద్దేశమని తమ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ను నారాయణఖేడ్లో నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మోహిద్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మోహిద్ పటేల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసేలా ప్రతి ఒక్క భారతీయునికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని పథకాలు అందేటట్లు చూడాలని ఆ అంశాలపై అసెంబ్లీలో



మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉన్న పైపులను తొలగించి వాటర్ ట్యాంక్ సమస్యను పరిష్కరించాలి

రాయపోల్ జనవరి 6 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని వినాయకుని గుడి దగ్గర ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నాయి. గత కొద్ది రోజుల నుంచి నీరు లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వలన కాలనీవాసులకు నీటి ఎద్దడి తలెత్తుతుంది. వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న రోడ్డుపై నీరు మొత్తం నిల్వ ఉండడంతో ఆ మార్గంలో ప్రజలు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలకు నీరు సరఫరా అవుతుంది. ప్రతిరోజు ట్యాంక్ లీకేజీలు నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో కూడా తెలియని పరిస్థితులలో వాటర్ మ్యాన్ ఉండటం వల్ల రోజు ప్రజలు సమయానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఎదురవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు. ఆదివారం ఉదయం నుంచి ట్యాంకులో ఉన్న నీరు మొత్తం లీకేజీ వల్ల ఖాళీ అయిపోయాయి. ప్రస్తుతం వాటర్ ట్యాంకులో నీళ్లు నిలువ ఉండడం లేదు. సోమవారం ఉదయం నల్లాల ద్వారా నీళ్లు వస్తాయో



రావోని ఎస్సీ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ నీటి సమస్య ఆ నీరు లీక్ కావడం వలన ఆ రోడ్డు గుండా నడవడానికి కూడా ఇబ్బంది అవుతుందని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు వాపోతున్నారు.

## కోనాపూర్ లో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**-ఎమ్మెల్యే సహకారంతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు**



తాండూర్ జనవరి 5 ప్రజా జ్యోతి:

తాండూర్ మండలం కోనాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం నిధులతో చేపట్టిన సిసి రోడ్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ వెంకటేష్, కే రాజు గౌడ్, ఆర్ వెంకటయ్యల సమక్షంలో పనులకును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులను చేపడతామని చెప్పారు. పంచాయతి పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణలో ఆదివారం రోజు కోనాపూర్ గ్రామంలో రూ 5లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఇంటి నుండి బోనమ్మ దేవాలయం వరకు నిర్మించే సిసి రోడ్డు పూర్తి చేయడంతో ఆ వార్డు ప్రజల ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.

## వడ్డేమాన్ లో సంపులో పడి రైతు మృతి

నాగర్ కర్నూలు, జనవరి 05 ప్రజా జ్యోతి



బిజినపల్లి మండల పరిధి లోని నంది వడ్డేమాన్ గ్రామం లో సంపు గుంతలో పడి యువ రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుంటి బంగారయ్య(38) రోజువారిగా పొలం దగ్గర ఉన్న సంపులో మోటారు పెట్టేందుకు వెళ్ళగా మోటారు నడవలేదు. దీంతో మోటార్ ను సరి చేసే క్రమంలో ప్రమాద వశాత్తు కాలుజారి సంపులో పడిపోయాడు. బంగారయ్యకు ఈత రాకపోవడంతో మృతి చెందాడని, మృతునికి భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల : జనవరి 5 (ప్రజాజ్యోతి)



నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను సంఘం ఉపాధ్యాయులతో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు నిరుపేదల అధికంగా ఉంటారని వారికి నాణ్యమైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందుకే తాను ఈ సంవత్సరం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు శూలను అందజేశానని వారిని మరింత ప్రోత్సహించేందుకు వచ్చేస్తా మాత్రం శూల తో పాటు బ్యాక్ వాటర్ బాటిల్ అందజేస్తానని హామీ ఇచ్చారు పిఆర్టియు సంఘం నాయకులు ఉపాధ్యాయుల హక్కుల కొరకు పోరాడుతూనే విద్యార్థుల భవిష్యత్తుకై పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి వైస్ చైర్మన్ రాజు గౌడ్ పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐదు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతులను కాంగ్రెస్ మోసం చేసింది

**– మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి**

కల్హే ర్. 5. జనవరి ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ. రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసి కేవలం 12 వేలుతో కంటి తడుపుగా సరిదిద్దు చర్యలు తీసుకుంటుందని అన్నారు. బీ.ఆర్.ఎస్ . రాష్ట్ర మరియు పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని మొదటి విడత రూ.5 వేలు ఇచ్చారని అది కూడా బీఆర్ఎస్ జమ చేసిన డబ్బులే అన్నారు. దాంట్లో కూడా కాంగ్రెస్ నాయకులు డబ్బులు మింగేసారని అన్నారు. రైతులను మోసం చేసిన నాయకులు గాని. రైతులను ఆశల్లో పెట్టి మోసం చేయడం మంచిది కాదన్నారు. రైతుల యొక్క ఆవేదన గురి చేయొద్ద న్నారు వారికి అందిస్తున్న సబ్సిడీ సేంద్రియ ఎరువులను బ్యాంకు ద్వారా అందించే రుణాలు సకాలంలో అందించేలా చేయాలని. దగా చేసిన కాంగ్రెస్ పార్టీని రైతులు గమనిస్తున్నారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# కన్స్యూమర్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు మాజీ సర్పంచ్ కరికే శ్రీనివాస్ ను పరామర్శించిన

**– రాష్ట్ర ఎస్సీ ఎస్టీ పివో యాక్టు మెంబర్ షెడ్యూల్ క్యాస్ట్ హక్కుల పరిరక్షణ ఆలిండియా అడ్వైజర్ బిట్ల వెంకటేశ్వర్లు**

**– మాజీ మావోయిస్టు నాయకులు శ్రీరాముల శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్ పాపన్న**

**– ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్**

రాయపోల్ జనవరి 5 ప్రజా జ్యోతి

హైదరాబాదులో ఇటీవల ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చికిత్స ఆయన సందర్భంగా తన సిద్దిపేట నివాసంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ప్రజాసంఘ నాయకులు ఓదార్చారు.



# స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**– మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ**

జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకో వాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజాని కి ఆదర్శవంతంగా, ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుప వచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియ జేసారు. ఏ సమాచారం గురించి తెలుసు కోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, న్యాయ వాదులు విజయ్ కుమార్, రాఘవేందర్ నాయక్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యా వ్యవస్థలో మార్పులు అవసరం

**–విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి**

నాగర్ కర్నూల్, జనవరి 05

విద్యా వ్యవస్థలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యా వ్యవస్థ లో మార్పులు జరగాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య చదివిన యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో వెనుకబడుతున్నారని దీనికి కారణం వారు చదివిన చదువుకు చేస్తున్న పనికి సంబంధం లేకుండా పోయిందని,ఉన్నత విద్య పూర్తి చేసిన వారు ఉద్యోగం,ఉపాధి అంశాలు పొందాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిందన్నారు.జనవరి 8న ఇంజనీరింగ్,పీజీ డిగ్రీ కళాశాలలలో మేధోమధనం కార్యక్రమం చేపట్టనున్నారని సిలబస్ మార్పుతో పాటు ఉన్నత విద్య చదివే విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన 200 పేజీలతో కూడిన స్టడీ మెటీరియల్ తయారు చేస్తున్నారన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు ప్రతిపాదనలు ఇచ్చారని వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అని తెలిపారు.



# శ్రీరామసేన వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్ కర్నూలు,జనవరి 05 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఆదివారం జిల్లా నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు తీగల భాస్కర్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను గౌరవా ధ్యక్షులుగా ఖానాపూర్ శ్రీనివాసులు, కన్వీనర్గా తీగల భాస్కర్, అధ్యక్షులు గా దాసరి గొల్ల నిరంజన్, జనరల్ సెక్రటరీగా ఏటిగడ్డ శ్రీనివాసులు, క్యాషియర్గా రాగిశెట్టి పుల్లయ్య, న్యాయ సలహాదారుగా గుర్రం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఏర్పాటు



వెల్దుర్తి(ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో బహుజన సమాజ్వాది పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ అధ్యక్షతన వహించి ఆదివారం గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్, జిల్లా ఇన్చార్జి కుతాడి నరసింహులు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజ్వాది పార్టీ ఆధ్వర్యంలో మానేపల్లి గ్రామ అధ్యక్షుడిగా కిరణ్, వెల్దుర్తి మండల అధ్యక్షుడుగా బిక్షపతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిఎస్పి జిల్లా సీనియర్ నాయకులు మాణయ్య, జిల్లా కార్యదర్శి శాంతి కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ కార్యదర్శి పవన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ గౌడ్ ఫౌండేషన్ ద్వారా 15 బెంచీలు ఏర్పాటు

**– బెంచీలు సమకూర్చిన శేఖర్ గౌడ్ కు సన్మానం**

యాచారం, జనవరి 05 (ప్రజాజ్యోతి):



ఈసీ శేఖర్ గౌడ్ సహకారంతో శేఖర్ మామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తక్కల్లపల్లి తండా కు మొత్తం 15 సిమెంటు బెంచీలను సమకూర్చారు. సమ కూర్చిన బెంచీలను గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రోడ్డుకు ఇరువైపులా, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, బాల గ్రామ్ కంటి ఆసుపత్రి వద్ద, ఎర్రగొల్ల తండా వద్ద వీటిని ఏర్పాటు చేసినట్లు టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్ వెంకటేష్ పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఫౌండేషన్ సేవలంది ంచడం అభినందనీయమని అన్నారు. మున్ముందు ప్రజోప యోగ పనుల నిమిత్తం ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం బెంచీలు సమకూర్చిన ఫౌండేషన్ నిర్వాహకులు శేఖర్ గౌడ్ మామను గ్రామస్తులంతా సన్మానించారు. కార్యక్రమంలో విజయ్, మోతిరాం తదితరులు ఉన్నారు.

# అంతారంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**- మహా పడిపూజను నిర్వహించిన కావలి స్వరూప వెంకటేష్ బాబు**

**- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అంతారం**

**చేవెళ్ల జనవరి 05(ప్రజా జ్యోతి):**

స్వామియే శరణం అయ్యప్పా..శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అంతరం గ్రామం మార్మోగింది. చేవెళ్ల మండలం అంతరం గ్రామానికి చెందిన కావలి స్వరూప వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. మడపతి నాగరాజు నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో%్రా% శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో ..అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప,గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ మహా పడి పూజకు కార్యక్రమానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, అంతరం గ్రామ మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, గుడి మల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణపురం నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం తరుణ్, రామస్వామి, అల్లి ప్రవీణ్, విష్ణు, అంబేద్కర్ సంఘం నాయకులు మణికంఠ, తెలుగు నవీన్, శ్రీనివాస్ రెడ్డి, గురు స్వాములు వెంకటేష్, శంకరయ్య, సన్నిధానం గురుస్వామి స్నేహిత్, గంట స్వాములు బాలకృష్ణ శేఖర్ నవీన్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, కన్నె స్వాములు అరుణ్ హరి బాలు సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటు









**- క్రీడలు మానసికోల్లానంతో పాటు శరీర ద్రాడున్యానికి దోహదపడుతాయని**

**- మొయినాబాద్ సీ ఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు**

**మొయినాబాద్, జనవరి 05(ప్రజా జ్యోతి )**

యువత క్రీడా రంగంలో ఉజ్వల భవిషత్తును నిర్మించుకోవాలని మొయినాబాద్, సీ ఐ జి.పవన్ కుమార్ ర్రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో సీజన్-1లో భాగంగా గ్రామానికి చెందిన యువ నాయకుడు గుమ్మళ్ల సీతారాంరెడ్డి నిర్వహించిన సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటుకు ఆదివారం సీఐ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. టోర్నమెంటులో 5 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆధునిక సమాజంలో చాలా అప్రమత్తంగా ఉన్న వారికి మంచి జీవితం ఉంటుందని చెప్పారు. సామాజిక మాధ్యమాలు చెడు అలవాట్లు యువత జీవితాన్ని చిత్తు చేస్తున్నాయని వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచి జీవితాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ అతి చెరువలో ఉండటంతో అనేక మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నయని వాటిని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిషత్తును నిర్మించుకోవాలని సూచించారు. మంచి జీవితాన్ని పొందాలంటే విద్య ప్రధాన ఆయుదమని విద్యను అభ్యసించిన తరువాత క్రీడా రంగంతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలు మానసికోల్లానంతో పాటు శరీర ద్రాడున్యానికి దోహదపడుతాయని ఇరు ప్రాంతాల మధ్య మంచి సంబంధాలను మెరుగు పర్చుకోవడానికి ఆవకాశం ఉంటుందని చెప్పారు. క్రికెట్ టోర్నమెంటులో పాల్గొన్న ప్రతి క్రీడా పౌరుడు ఉత్తమ ప్రతిభను కనబరిచి గ్రామంలో ఉన్న యువతకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. యువతను మంచి మార్గంలో నడిపించడానికి క్రికెట్ టోర్నమెంటును ఏర్పాటు చేసిన గుమ్మళ్ల సీతారాంరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. కార్యక్రమంలో క్రికెటు టీం క్యాప్టెన్లు బొర్ర జగన్, బి వినోద్ కుమార్, ఎన్ మహేందర్ రెడ్డి. బొర్ర సందీప కుమార్, కరోల్ల శ్రీనివాస్, ఈగ రవీందర్ రెడ్డి. పోతుల ప్రభుయాదవ్, యాలాల గౌతంరెడ్డి పోతుల రాజుయాదవ్, ఐ రోళ్ల శ్రీధర్, సీహెచ్ మధుసుదన్ గౌడ్,, ఎర్రోళ్ల అనీల్ కుమార్, ఈగ సాయికిరన్రెడ్డి, ఎండీ ఆదిల్, నిర్వులు జ్ఞానేశ్వర్రెడ్డి,పై సందీప్ రెడ్డి, ఈగ మహేష్ రెడ్డి, ప్రశాంత్రెడ్డి, శ్రీపతిరెడ్డి, విజయ్ గౌడ్, అంజి యాదవ్ .కన్న, పవన్ రెడ్డి. పి. విజయ్, అరవింద్ రెడ్డి, పాషం బాల్ రాజ్ . జ్ఞానేశ్వర్ యాదవ్, ఎల్లని మల్లేష్, సురేష్,బి శ్రీకాంత్, సోయల్ పాషం సతీష్, ఎల్లని జనార్ధన్, గోపి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న రంగ నాయక స్వామి ఆలయం



**నాగర్ కర్నూల్, జనవరి 05ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో గల రంగనాయక స్వామి ఆలయంలో ఈనెల 10న వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రిక ను ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డికి నిర్వహకులు అందించారు.అత్యంత పురాతన చరిత్ర కలిగిన వైష్ణవ దేవాలయం కావడంతో వైకుంఠ ఏకాదశినాడు ఉత్తర ద్వార దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**- శుభాకాంక్షలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి**



**చేవెళ్ల జనవరి 05 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, కాలే శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్ అక్రమ వసూళ్లు





రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జువాల జీ కార్యాలయంలో ఓ ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నట్లు సమాచారం. ఉన్నతాధి కారులకు సమాచారం అందించిన గాని ఆ ఎంప్లాయ్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఎల్బీనగర్ పరిధి కర్మన్ఘాట్ లో నూతనంగా నిర్మిస్తున్న సెల్లార్ విషయమై ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ ఎలాంటి సంబంధం లేని డాటా ఎంట్రీ ఆపరేటర్ సెల్లార్ యజమానిని డబ్బులు డిమాండ్ చేయగా సదరు యజమాని డబ్బులు ఇస్తా అని పిలిచి దేహశుద్ధి చేసి చైతన్యపురి పోలీసులకు అప్పగించాడు. సంబంధిత రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జువాలజీ కార్యాలయం నుంచి ఉన్నత అధికారిగా పనిచేస్తున్న అధికారి వచ్చి తమ ఆఫీసులోనే పనిచేస్తున్నాడని ఇలాంటి తప్పు మళ్ళీ జరిగదని పుచికతు తో తీసుకుని వెళ్ళారని ఆ అవుట్సోర్సింగ్ ఎంప్లాయ్ ఉన్నతాధికారులు పంపిస్తేనే వెళ్లాడా..? లేదా తనంతట తానే వెళ్ళాడా..? అధికారులకు తెలిసాక కూడా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని పూర్తి అక్రమాలన్నీ అధికారులు కన్ను సైగలతోనే సాగుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు పూర్తి విచారణ చేసి నిజనిర్ధారణలో తేల్చాలని సంబంధిత ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ ని విధుల నుండి తొలగించాలని భాదితులు కోరుతున్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన



**చేర్యాల ప్రజాజ్యోతి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం చేర్యాల మండల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు సిబ్బందితో కలిసి కొమురవెల్లి టెంపుల్ ఆవరణంలో వాహన దారులకు, ప్రజలకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా హెల్మెట్, తప్పకుండా సీట్ బెల్టు ధరించాలని సూచించారు.

## సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని అందుకున్న కోల ఉమాదేవి

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



సావిత్రిబాయి పూలే జన్మదిన పురస్కరించు కొని అసెంబ్లీ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ చేతుల మీదుగా పురస్కారాన్ని సిద్దిపేట జి ఆర్ ఫౌండేషన్ నిర్వాకురాలు శ్రీమతి కోల ఉమాదేవి సతీష్ గౌడ్ అందుకున్నారు సిద్దిపేట మండలం లోని మిట్టపల్లి. చేయూతనిచ్చే ఉద్దేశంతో గత 8 సంవత్సరాల నుంచి దాదాపు 20 మందికి మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ వార్ లో సామాజిక చేయూత నింపుతూ సేవలను గుర్తించి సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవార్డును హైదరాబాద్ రవీంద్ర భారతిలో అవార్డు అందజేశారు

## మున్నూరు కాపు సంఘం క్యాలండర్ ఆవిష్కరణ



**కొల్చారం... జనవరి 5 :(ప్రజాజ్యోతి )**

మండల కేంద్రమైన కొల్చారంలో మున్నూరు కాపు సంఘం 2025 సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. మున్నూరు కాపు సంఘం జిల్లా కోశాధికారి చౌరిగారి లక్ష్మీ నర్సింలు పటేల్ ఆద్వర్యంలో గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న తిరుమలయ్య స్వామి గుడి ఆవరణలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, నాయకులు దేవన్నగారి శేఖర్ పటేల్, జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు తిమ్మన్నగారి శ్రీధర్ పటేల్, సీనియర్ జర్నలిస్ట్ లు చౌరిగారి నాగభూషణం పటేల్, పట్లోరి వెంకటేశం పటేల్ , సంఘ పెద్దలు ఆకుల సిద్దిరాములు పటేల్, చౌరిగారి కిషన్ పటేల్, చౌరిగారి సంతోష్ పటేల్, పెద్దపురం అశోక్ పటేల్, చౌరిగారి భాస్కర్ పటేల్, చౌరిగారి ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో మహా పడిపూజ

**- ప్రత్యేక పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,బిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 05(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో మహా పడిపూజను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహా పడి పూజకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లళ్ళ కార్తీక్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడి పూజకు అయ్యప్పస్వామి భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారిని స్మరించుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి

**- పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలి**
**- రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ విడుదల చేయాలి**
**- ఫార్మాసిటీ రద్దు చేసి రైతుల భూములు తిరిగి ఇవ్వాలి**



**యాచారం, జనవరి 05 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో ఆదివారం మాల్ లో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న యాదయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతలు మాత్రం గడప దాటలేదని మండిపడ్డారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు లేక ఈ ప్రాంతంలో పేద ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వాటన్నిటిని మంజూరు చేయాలన్నారు. ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు విడుదలతో పాటు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని ఫార్మాసిటీ కోసం రైతుల నుంచి సేకరించిన భూముల్ని తిరిగి ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకొని తద్వారా ఫార్మాసిటీని రద్దు చేయాలన్నారు. దేశంలో మతోన్మాద బిజెపిని నివారించేందుకు లౌకిక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర 4 మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి, భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు, బ్రహ్మయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు, పిరాటి వెంకటయ్య, ఎం జె వినోద్, తావు నాయక్, కంబాలపల్లి విప్లవ్ కుమార్, ఎండి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి

**యాలాల్ జనవరి 5 ప్రజా జ్యోతి**



బీసీలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే వారి సమగ్ర అభివృద్ధి జరుగుతుందని మండల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి అన్నారు. ఆదివారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను మండల యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గాజుల మన్నాన్, అక్కంపల్లి నగేష్, రాజులతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్ష్మీనాచారి మాట్లాడుతూ... బీసీలు సంఘటితమై రాజకీయపరంగా ముందున్నప్పుడే వారి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గతంలో ఉన్నత వర్గాలకు చెందిన వారు రాజకీయాల్లో ఉండడం చేత బీసీలకు సముచిత స్థానం లభించలేదన్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు తమ వర్గాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు వెళ్లడం వల్ల బీసీలు అనుకున్న స్థాయిలో ముందుకు వెళ్లలేకపోయారని అన్నారు. కానీ నేడు బీసీలు ఐక్యంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో బీసీలే రాజకీయపరంగా చక్రం తిప్పడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహమ్మదాపూర్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**హుస్నాబాద్, జనవరి 05 (ప్రజా జ్యోతి)**



హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంఘ శ్రీధర్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దిపడిగ ఇంద్రారెడ్డి, మామిడి తిరుపతి, మెరుగు వెంకటయ్య, సంపత్ రెడ్డి, సంఘ పద్మ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎడపల్లి శ్రీకాంత్, మడిపడిగే ప్రకాష్, బొల్లి చిన్న, వివో అధ్యక్షులు పొన్నం వెన్నెల, కోయడ శ్రీలత, సిఏలు కొండి శ్రీదేవి, కుంచం రూప, గ్రామం మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు ప్రమాణాలను పాటించాలి

**- రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారుల కు అవగాహన....**

**- మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి.**

**కొల్చారం...జనవరి 5:( ప్రజా జ్యోతి )**

వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు వారి కుటుంబ సభ్యులను గుర్తుపెట్టుకుని వాహనాలు నడిపినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు .ఆదివారం నాడు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారులు రోడ్డు ప్రమాణాలను పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఆటోలు నడుపుకునేవారు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లడని ఓవర్ లోడ్ వలన అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో 22 రోడ్డు ప్రమాదాలకు సంబంధించి కేసులు నమోదైతే




అందులో 12 కేసులు స్వతహాగా ప్రమాదాల కు గురైనవే ఉన్నాయని వెల్లడించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రు లే బాధ్యులవుతారని అన్నారు ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించి వాహనాలను నెమ్మదిగా నడపడం అలవర్చుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని అతివేగంగా వెళ్లకూడదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఆయన వెంట ఎస్సై మహమ్మద్ గౌస్, సిబ్బంది శేఖర్, శంకర్, తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై మహమ్మద్ గౌస్

**కొల్చారం... జనవరి 5 :(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రమైన కొల్చారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాడుసూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్సై మహమ్మద్ గౌస్ . అనంతరం ఎస్సై మహమ్మద్ గౌస్ ను శ్రీధర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జులకంటి సంగమేశ్వర్, మెదక్ జిల్లా భాజపా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, భాజపా మండల ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్ గౌడ్, బూత్ కమిటీ సభ్యులు తమ్మలి సంతోష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంటు రాజా గౌడ్, పట్లూరి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, గొల్ల కిష్టయ్య,



కారోబార్ వర్ల ప్రభాకర్. సూర్య దినపత్రిక రిపోర్టర్ వనమాల శ్రీధర్, పోలీస్ సిబ్బంది శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న వరద కాలువ నిర్మాణం నిమిత్తం జరుగుతున్న పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆదివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని, అలానే ప్రజలు ఆత్యవసరతను మరియు శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నందున ప్రజలు సంయమనం పాటించాలని అన్నారు. ట్రాఫిక్ మళ్లింపుల దగ్గర క్రమశిక్షణతో అధికారులకు సహకరించాలని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. ఏ చిన్న సమస్య నా దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు నాయకులు మరియు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుని సన్మానించిన వెంకటేశం గుప్తా



**చేవెళ్ల జనవరి 05(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్ గుప్తాను చేవెళ్ల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశం గుప్తా సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం కార్యవర్గ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా గందె సురేష్ గుప్తా ఎన్నికవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మధుసూదన్ గుప్తా, ఉడుత రఘు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ మధుసూదనాచారిని కలిసిన కొలే జగన్నాథం చారి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలె జగన్నాధం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ సభ విజయవంతం కావడంతో ఈరోజు ఆదివారం తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ స్పీకర్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సిరికొండ మధుసూదనాచారి నివాసం లో కలిసి శాలువాతో సత్కరించి మెమొంటో ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పైన, ఉప్పల్ బగాయతు పైన చర్చించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి మీరు చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని ఇంకా ఉధృతంగా చేయాలని సలహా సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనిన రాష్ట్ర అధ్యక్షులు కొలె జగన్నాథం ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి గౌరవ మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి మహిళా ఉపాధ్యక్షురాలు అశ్విని ,మహిళా కార్యదర్శి జయశ్రీ ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**సంగారెడ్డి జనవరి 5 (ప్రజా జ్యోతి)**




రాయికోడ్ మండలంలో కొన్ని రోజుల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ఆదివారం స్థానిక ఎస్ఐ నారాయణ సంబంధిత బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సిఈఐఆర్ ద్వారా కనుక్కొని ఫోన్ ని సంబంధిత ధర్మాపూర్ నవీన్ కు అందజేసినట్లు తెలిపారు. ఎవరైనా తమ యొక్క సెల్ ఫోన్ పోగొట్టుకున్నచో మీసేవ ఆన్లైన్ ద్వారా గాని లేదా పోలీస్ స్టేషన్కు నేరుగా వచ్చి ఫిర్యాదు చేసినచో సీఈఐఆర్ పద్ధతిలో వారి యొక్క ఫోన్ ని వెతికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం నాయకులు

**- కంచె పెద్దమ్మ దేవాలయానికి భూమి కేటాయించాలని విన్నపం**

**యాచారం, జనవరి 05 (ప్రజాజ్యోతి):**

నానక్ నగర్ కు చెందిన పెద్దిరాజు పెద్దమ్మ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో 100 ఏళ్ల పురాతన చరిత్ర గల మహిమగల పెద్దమ్మ ఆలయం ఉందని ఏటేటా నిర్వహించే బోనాల జాతర ఉత్సవాల్లో గ్రామంతో పాటు ఇతర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సందర్శనకు వస్తుంటారని పేర్కొన్నారు. అయితే పెద్దమ్మ గుడి భూమి ఫార్మాసిటీలో ఉందని గతంలో ఉన్న తహసిల్దార్ రఘునందన్ రావు చెప్పారని ఇందుకు పెద్దమ్మ గుడి గుడి కోసం రెండు ఎకరాల భూమిని ఇప్పిస్తానని అన్నారని గుర్తు చేశారు. ప్రసిద్ధి చెందిన కంచె పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి సహకారం అందించి భూమి కేటాయించాలని ఎమ్మెల్యేకు నాయకులు విన్న వించారు. ఇందుకు ఎమ్మెల్యే సాను కూలంగా స్పందిస్తూ పెద్దమ్మ గుడికి భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. నాయకులు బర్ల మల్లేష్ యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, నక్క పాండు, శేఖర్, తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



# సగరుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని సగర సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సగర సంఘం సభ్యులకు ఎల్లపుడు తనకు అండగా ఉంటామని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సగరులకు ఎవరి ఎలాంటి ఆపదవచ్చిన అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దిండు లోకేష్, జానకిరామ్, ఆవుల రవి, గిరి సాగర్, రాజు సాగర్, అర్జున్, నాగరాజు, సురేందర్, గుంటి కృష్ణ, వెంకట లక్ష్మీ, జయమ్మ, పూజ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు గేదెలు రాత్రికి రాత్రే చోరీ జీవన ఉపాధి కోల్పోయిన కందల పెంటయ్య

**- రెండు గేదెలతో వచ్చే పాలతో జీవనోపాధి కోల్పోయిన అంటున్న రైతు**

**మనోహరాబాద్, జనవరి 05 ( ప్రజా జ్యోతి )**

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కందల పెంటయ్య అనే రైతు రోజువారీగా గేదెలను మేపుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. దీంతో రైతు పెంటయ్యకు చెందిన రెండు గేదెలు శనివారం అర్ధరాత్రి దొంగతనంకు గురి కావడంతో రైతుబిక్కుమన్నాడు. ఒక గేద నుంచి వచ్చే పాలు సుమారు 10 లీటర్లు రెండు గేదెలు కలిపితే 20 లీటర్ల పాలు అమ్ముకొనే జీవనం కొనసాగిస్తున్నాడు. చోరీకి గురి కావడంతో గేదెలు జీవన ఉపాధి కోల్పోయానని దిగులుతో రైతు బెంగ పడుతున్నాడు. ఇది తెలుసుకున్న రైతు చుట్టుపక్కల పరిశ్రమల లో సీసీ కెమెరాలు పరిశీలించిన ఫలితం లేకుండా పోయింది. ఆదివారం, మనోహర బస్ స్థానిక పోలీస్ స్టేషన్లో రెండు గేదెలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేసినట్లు ముప్పిరెడ్డిపల్లి కి చెందిన రైతు కందల పెంటయ్య ప్రజా జ్యోతి తో తెలిపారు. ఎవరికైనా తెలిసి ఉంటే గేదెలు జాడ తెలుపగలరని ఆవేదనతో ప్రజా జ్యోతి ముందుకొచ్చారు. గేదలు చోరీకి గురి కావడంతో జీవన ఉపాధి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.



# దీప దాస్ మున్షికి స్వాగతం పలికిన కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 05(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షి నాగార్జున సాగర్ పర్యటనకు వెళ్తున్న క్రమంలో నాగార్జున సాగర్ జాతీయ రహదారి బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ వద్ద టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలికిన టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు, స్థానిక కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ కొత్త కుర్మా యశ్వంత్. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.సాగర్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎరుకలి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రేమకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**కల్వకుర్తి జనవరి 5 (ప్రజా జ్యోతి)**

మారుమూల రెడ్యతాండ నుంచి ఉబ్ తెలంగాణ రాష్ట్రం "డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ " ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శి గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్ కు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఈ రోజు రాష్ట్ర సెక్రటేరియేట్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యమమే తన ఊపిరిగా పెట్టుకొని విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషిస్తూనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించి రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణ భాగమై మరియు ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా పనిచేస్తూ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించాలని 10 సంవత్సరాలు పోరాటం చేసి ఇప్పుడు తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా జరిగిన ఉద్యోగ సంఘ ఎన్నికలలో ప్రేమ్ భారీ మెజారిటీ తో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్ముగోని రవి గౌడ్, రమణ గౌడ్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన బిఆర్ఎస్ నాయకులు...

**కల్వకుర్తి జనవరి5( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు.నిరుపేద కుటుంబానికి చెందిన కడారి వెంకటయ్య మరణించడంతో అతని తల్లి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయం తెలుసుకున్న మార్చాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి,ల దృష్టికి తీసుకువెళ్లారు.వారు తక్షణమే స్పందించి మృతుడు కడారి వెంకటయ్య తల్లి బాలమ్మ 5500 /-రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వట్టేపు బాలయ్య,గ్రామ మాజీ సర్పంచ్లు సునీత వెంకట్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య,మాజీ ఎంపిటిసి కడాల సంతోష మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు,మాజీ వార్డు సభ్యులు రాంరెడ్డి,దొక్క లింగం,నరేష్ గౌడ్,చెదురుపల్లి కృష్ణయ్య,కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, నాయకులు నిజాం సర్కార్, తాండ్ర తిరుపతయ్య,వట్టేపు గణేష్,రాజు,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యువ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

**-టీయూడబ్ల్యూజే ( H-143) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్**

నాగర్ కర్నూల్ జనవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ కు చెందిన యువ జర్నలిస్ట్, అంకితభావం కలిగిన ముఖేష్ చంద్రకర్ ను అవినీతి అక్రమాలు బయట పెట్టిన కారణంగా హత్య చేయడం పిరికిపంద చర్య అని టీయూడబ్ల్యూజే (H-143) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్ ప్రకటనలో ఆదివారం హత్యను ఖండించారు. హత్య చాలా బాధాకరమని, ముఖేష్ నిష్క్రమణ జర్నలిజం వర్గాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి జర్నలిస్టులు హత్యా గావించడం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ హత్య హేయమైనదని, పిరికిపంద చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖేష్ నడిపే "బస్తర్ జంక్షన్" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా బస్తర్ ప్రాంతంలోని సమస్యలను వెలికి తీసే క్రమంలో జరుగుతున్న అవినీతిపై అనేక కథనాలను వెలుగులోకి తేవడంతో.. అవినీ తిపరులైన కాంట్రాక్టర్లు ముఖేష్ ను గొడ్డలితో నరికి, సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని పడేశారని, ప్రజాస్వామిక దేశం లో ఇలాంటి హత్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. జర్నలి స్టులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





మోమిన్ పేట్ జనవరి 5 (ప్రజా జ్యోతి )

మోమిన్ పెట్ మండల కేంద్రంలోని మాణిక్య ప్రభు మందిరములో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప ఇరుముడి పూజ మహా పడిపూజ వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం మాణిక్య ప్రభు మందిర్ లో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప నామస్మరణతో మాణిక్ ప్రాంగణం మారం రోగింది అయ్యప్ప స్వాములు తమ దీక్షను విరమించుకోవడానికి శబరిమల వెళ్లి దీక్ష విరమించు కునేందుకు బయలుదేరడం జరిగిందని వారు అన్నారు ప్రతి ఒక్కరూ దైవచింతనగలిగి ఉండాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మోమిన్పేట్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ కౌన్సిలర్ గోపాల్ పిఎసిఎస్ చైర్మన్లు విష్ణువర్ధన్ రెడ్డి రామచంద్రారెడ్డి సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి శ్రీరాములు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతిరెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్ అనిల్ మరియు మోమిన్పేట్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మహిళ పట్ల దుర్భాషలాడిన నవపేట్ ఎస్ ఐ పైన చర్యలు తీసుకోవాలలి.

నవపేట్ జనవరి 5 (ప్రజా జ్యోతి )




సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన బాధిత మహిళ మంమాదారం గ్రామానికి చెందిన ఒక మహిళ కొనుక్కున్న భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమకు అమ్మలంటూ ఒత్తిడి చేస్తూ అమ్ముకుంటే మీ అంతు చూస్తామని బెదిరిస్తూ అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు ఆమె కొనుక్కున్న భూమిలో బోర్ ఉండడం చేత దానికి కూడా అదనంగా డబ్బులు కట్టించి ఒప్పంద కాగితాలు రాసుకోవడం జరిగింది అయినా కానీ భూమి మీకు అమ్మ లేదు అంటూ కొంతమంది వ్యక్తులు ఆమెను బెదిరించి భూమిలో బోరు ఎత్తుకుపోయారు ఆ మహిళ యొక్క తల్లిని పొలంలో పనులు చేస్తుండగా కొట్టిన సందర్భంలో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా కంప్లైంట్ పైన చర్య తీసుకోకుండా ఆ మహిళతో నీకు కబ్జా ఎవడు ఇచ్చిండు వాని తీసుకురా లేకుంటే నీ అంత చూస్తాను అని బెదిరించి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకోవడం జరిగింది. ఇట్టి విషయం పై ఎస్సై తన బాధ వినట్లేదని సిఐ నీ కలిసి చెప్పడం జరిగింది సిఐ వద్ద పిలిచి మాట్లాడుతున్న సందర్భంలో మహిళను సతాయిస్తున్న వ్యక్తులు మళ్లీ పొలంలో ట్రాక్టర్ వేసి ప్రయత్నం చేయగా ఇట్టి విషయంపై తిరిగి మళ్లీ ఎస్ఐకి కాంప్లిట్ ఇవ్వగా మీరే తెలివి ఉన్నోళ్లు అనుకుంటున్నారా పై అధికారుల దగ్గరికి పోయేటంత బలుపు ఉందా మీకు ఏమనుకుంటున్నారు అని తిట్టడం జరిగింది. ఇట్టి విషయంలో నేడు ఐదవ తారీకు రావాలని చెప్పగా తనకు న్యాయం చేస్తారు ఎస్ఐ గారు అనే ఉద్దేశం తో వెళ్లిన మహిళకు చేసేది ఏం లేదు నీ దిక్కున చోట చెప్పుకపో ఎక్కువ కథలు పడితే కేసు పెట్టి లోపల వేస్తా ఏమనుకుంటున్నావో అని బెదిరిస్తూ రియల్ వ్యాపారులకు పొలిటికల్ పలుకుబడి ఉన్న వ్యక్తులకు మద్దతునిస్తూ మహిళను కించపరిచేలా మాట్లాడుతూ అసభ్యకరంగా దుర్భాషలాడుతూ మాట్లాడిన ఎస్సై పైన కేసు లు పెట్టి చర్య తీసుకోవాలని డి.ఎస్.పి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.రేపు జిల్లా కలెక్టర్, కార్యాలయం ముందు ఆందోళన చెందుతున్నారు

# ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేది ఎప్పుడు

**- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



మోమిన్ పేట్ జనవరి 5 (ప్రజా జ్యోతి )

వ్యవసాయ రైతులకు ప్రభుత్వం రైతు భరోసా ఎప్పుడు ఇస్తావు అని వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు ఆదివారం మోమిన్పేట్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు బోర్డులు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా బకాయిలు మొత్తం ఇవ్వకపోతే కాంగ్రెస్ నాయకులు ఊర్లలో తిరిగే పరిస్థితులు కూడా లేదని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ కౌన్సిలర్ గోపాల్ పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి రామచంద్రారెడ్డి నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి శ్రీరాములు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ మండల యువజన విభాగము అధ్యక్షులు తిరుపతి రెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి నాయకులు అశోక్ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్ అనిల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరిగిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**పరిగి, జనవరి 05 (ప్రజాజ్యోతి):**

ముగ్గులు మన సంస్కృతి మన సాంప్రదాయాల్లో భాగం అని పూడూర్ మాజీ జెడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా అన్నారు. సంక్రాంతి పండుగలో భాగంగా పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో పూడూర్ మాజీ జెడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్త మహిళా మణులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల సంబరాల్లో భాగంగా గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా 5000, రెండో బహుమతిగా 3000, మూడవ బహుమతిగా 2000 రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫాంలోనున్న హీరోలు





## రైల్ భవన్‌వద్ద నిండు ప్రాణాన్ని రక్షించించిన సహస ఆర్.పి.ఎస్.ఎఫ్ సిబ్బందికి సత్కారం

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ మనోజ్ యాదవ్ గారు క్రిస్మస్ రోజున రైల్ భవన్ సమీపంలో జరిగిన ఒక విషాద సంఘటనలో ప్రదర్శించిన ధైర్యసహసాలకు మరియు శీఘ్ర ప్రతిస్పందనకుగాను రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ (ఆర్.పి.ఎస్.ఎఫ్), ఏ/కంపెనీ 14బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్స్ అయిన కులదీప్, రాజేష్ సైనీ మరియు శివరాజ్‌లను ఈ రోజు రైలు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ముగ్గురు సిబ్బందికి వారి అత్యుత్తమ సేవలకుగాను వ్యక్తిగతంగా ప్రశంసా పత్రాలతో పాటు ?4,000 నగదును అందజేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఎఫ్ వారి ధైర్యాన్నికొనియాడుతూ,"ఈ కానిస్టేబుళ్లు అత్యవసర పరిస్థితిలో, అసాధారణమైన ధైర్యాన్ని,సమయాస్ఫూర్తిని మరియు ప్రగాఢమైన కర్తవ్యభావాన్ని ప్రదర్శించారు. వారి చర్యలు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ లక్ష్యంలో సేవా స్ఫూర్తిని మరియు మానవత్వాన్ని ప్రదర్శించాయి." అని వ్యక్తపరిచారు. ఈ సంఘటన డిసెంబర్ 25న సుమారు మధ్యాహ్నం 3:15 గంటలకు, న్యూఢిల్లీలోని రైల్ భవన్ భవనానికి సమీపంలోని పార్లమెంట్ గేట్ ముందు రౌండ్‌అబౌట్ వద్ద జరిగింది. ఈ దృశచర్యకు పాలుపడ్డ వ్యక్తి 30 ఏళ్ల వయస్సు కలిగిన జితేంద్ర కుమార్ బాగ్‌పత్ నివాసిగా గుర్తించబడ్డాడు. రౌండ్‌అబౌట్‌లోని పార్క్ సమీపంలో తనకు తాను నిప్పంటించుకుని మంటల్లో చిక్కుకున్నప్పుడు పార్లమెంటు



ప్రాంతం వైపు పరుగెత్తాడు. రైల్‌భవన్‌లోని గేట్-6 వద్ద నిలబడి భద్రతా విధులను నిర్వహిస్తున్న ఆర్‌పిఎస్‌ఎఫ్ కానిస్టేబుళ్లు కుల్‌దీప్, రాజేష్ సైనీ, శివరాజ్‌లు విధుల నిర్వహణ ముగింపు సమయంలో వెంటనే రక్షించడానికి సిద్దమయ్యారు. వారు సమయస్ఫూర్తితో సమీపంలోని పాదచారుల సహాయంతో మంటలను ఆర్పడానికి గేట్ వద్ద అందుబాటులో ఉన్న రెండు దుప్పట్లను ఉపయోగించారు. వారి త్వరిత ప్రతిస్పందన వలన ఈ ప్రమాదం ఇతరులకు వ్యాపించకుండా కాపాడకలిగింది మరియు పరిస్థితి మరింత దిగజారకుండా నిలువరించకలిగింది. తదుపరి ఎస్.ఎచ్.ఓ /కర్తవ్యపథ్ మరియు



పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు అధికారులు వారి బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్నవ్యక్తికి వెంటనే తదుపరి సహాయక చర్యలు చేపట్టారు. బాధితుడిని అత్యవసర వైద్యం కోసం ఆర్.ఎం.ఎల్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఢిల్లీ డీసీపీ, ఏసీపీ సహా ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పౌరుల భద్రత మరియు శ్రేయస్సుకు కట్టుబడి ఉంది మరియు సిబ్బంది విధినిర్వహణలో ప్రదర్శించే ధైర్యం విధి పట్ల వారికున్న అచంచలమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందని చెప్పేందుకు పైన జరిగిన సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే.

## కాంగ్రెస్ హామీలు అబద్ధం.. వరంగల్ డిక్లరేషన్ మోసం

**కృష్ణకాలనీ, జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అబద్ధం..చివరకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఎకరానికి రూ.15వేలు ఇస్తానని మోసం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గత్యంతరం లేని పరిస్థితులో శనివారం క్యాబినెట్ మీటింగ్ పెట్టి రైతు డిక్లరేషన్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని రైతు డిక్లరేషన్ చేసి, ఇప్పుడు రూ.12వేలు ఇస్తానని రైతులను మోసం చేసిందని అన్నారు. రైతుల కిచ్చిన హామీల గురించి అడిగితే ప్రభుత్వం ముఖం చాటేస్తున్నదని మండిపడ్డారు. అంతే కాదు.. రూ.2లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు కొద్దిమందికి మాత్రమే జరిగిందన్నారు. రైతుభరోసా పూర్తిస్థాయిలో రుణమాఫీ, సన్న, దొడ్డు వడ్లకు రూ. 500బోనస్, వృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, మహిళలకు రూ. 2,500, రూ.500కే గ్యాస్, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి తులం బంగారం పథకాలను ఎప్పుడు ఇస్తారో ప్రకటించి, కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శబ్దం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా రసమయి బాలకిషన్

**మానకొండూర్ రూరల్ :** ఆరో గ్యారంటీ అయిన రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని మానకొండూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో పల్లెమీద చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో రైతు భరోసాకు రూ.15 వేలు ఇవ్వాలని రైతుల తరపున నిరసన, ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మాట, ప్రతి హామీని విస్మరిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్లీ మళ్లీ నిరూపించుకున్నదని మండిపడ్డారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చడం సరికాదన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నియోజక వర్గంలోని బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.